teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 352 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 24 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




## ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా

సవాల్ కు హరీష్ సిద్ధమా.. అంటూ రేవంత్ రెడ్డి వాఖ్యలు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని మరోసారి స్పష్టం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంగళవారం మద్దూరులో కొడంగల్ నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకు కౌంటర్ ఇచ్చారు. రుణమాఫీ చేయకపోతే

మిగతా 2 లో




రాష్ట్రంలో గణనీయమైన సవాళ్ల మధ్య

# ఆర్టీఐ యాక్ట్

## కమిషనర్లు లేక పేరుకుపోతున్న పెండింగ్ దరఖాస్తులు

పీఐఓల నిర్లక్ష్యంతో హక్కు పొందుటలో తప్పని తిప్పలు

చట్టం లక్ష్యాలను సాధించడంలో "ప్రభుత్వాలు" విఫలం

చట్టాన్ని బలహీనపరుస్తున్న "సమాచార" జాప్యం

హైకోర్ట్ జోక్యం చేసుకున్నా.. జాడలేని కమిషనర్లు..!

తీన్మార్ న్యూస్ ప్రత్యేక కథనం

2005 సమాచార హక్కు చట్టం భారతదేశంలోని ఒక కీలకమైన చట్టం, ఇది ప్రభుత్వ పనితీరులో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడానికి రూపొందించబడింది. ఇది ప్రభుత్వ అధికారుల నుండి సమాచారాన్ని పొందేందుకు పౌరులకు అధికారం ఇస్తుంది, తద్వారా పాలన మరింత బహిరంగంగా మరియు ప్రతిస్పందించేలా చేస్తుంది. ఏది ఏమైనప్పటికీ, తెలంగాణలో ఆర్టీఐ అమలు గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంది



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్):, చట్టం యొక్క లక్ష్యాలను సాధించడంలో వైఫల్యం చెందిందని చాలా మంది భావించే పరిస్థితికి దారితీసింది. ఆన్‌లైన్ RTI సమాచార వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా RTI దరఖాస్తులను సులభతరం చేయడానికి తెలంగాణ చర్యలు చేపట్టింది. ఈ పోర్టల్ రాష్ట్రంలోని వివిధ విభాగాలు మరియు ప్రభుత్వ అధికారులతో RTI దరఖాస్తులు మరియు మొదటి అప్పీళ్లను దాఖలు

మిగతా 2 లో

## లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి

# సిద్ధమవుతున్న కేసీఆర్

ఈ నెల 24 నుంచి ప్రారంభమవనున్న రోడ్‌షోలు

అత్యవసర పరిస్థితిని బట్టి రూట్ ఛేంజ్ కు అవకాశం

ప్రభుత్వ సెక్యూరిటీ లేదు.. 100 మందికి పైగా వలంటీర్లు



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి కేసీఆర్ సిద్ధమవుతున్నారు. ఈ (నెల 24) బుధవారం నుంచి రోడ్‌షోలు ప్రారంభిస్తున్నారు. అందుకు భారీ కాన్వాయి సిద్ధం చేస్తున్నారు. సుమారు వంద వాహనాలతో తరలివెళ్తున్నారు. యూనివర్సిటీ నుంచి విద్యార్థి నాయకులు, గజ్వేల్ నుంచి కూడా ముఖ్య నేతలు సైతం కేసీఆర్ వెంట వెళ్లనున్నారు. పార్టీ అధినేతకు రోడ్‌షోలో ఇబ్బందులు కలుగకుండా పార్టీ యువనేతలే వలంటీర్లుగా వ్యవహరించనున్నట్లు సమాచారం. అకాల వర్షాలతో పంటనష్టం జరిగినా, అత్యవసర పరిస్థితులను బట్టి రోడ్ షో రూట్ మ్యాప్‌ను ఛేంజ్ చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. రోడ్డు షో 17

మిగతా 2 లో

## కవిత కస్టడీని మరో 14 రోజులపాటు పొడిగింపు




కవితకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలు తారుమారవుతాయన్న ఈడీ

కేసు పురోగతి వివరాలు న్యాయమూర్తికి అందజేత

60 రోజులలలోను కవితపై ఛార్జీషీట్ వేస్తామన్న ఈడీ

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడిషియల్ కస్టడీని మరో 14 రోజులపాటు పొడిగించింది ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు. నేటితో

మిగతా 2 లో



## మేడిగడ్డ బ్యారేజికి పిల్లర్లు కుంగుబాటుపై

# కేసీఆర్ వివరణ

## ఇసుక కుంగి పిల్లర్లకు క్రాక్ వచ్చింది

బ్యారేజికి సంబంధం లేకుండా వందల టీఎంసీలు తీసుకోవచ్చు

గోదావరిలో 50వేల క్యూసెక్కుల నీళ్లస్తే పంప్‌హౌస్ రన్ అవుతుంది

కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయం చేస్తే ఊరుకోం

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): మేడిగడ్డ బ్యారేజికి సంబంధించిన రెండు పిల్లర్లు కుంగిపోవడం వెనుక జరుగుతున్న ప్రచారాలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వివరణ ఇచ్చారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాధాన్యత ఏంటనేది స్పష్టంగా తెలిపారు. ఓ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాళేశ్వరం స్వరూపాన్ని వివరించారు. అంతర్ రాష్ట్ర వివాదాలు, ముంపు సమస్యలు రావద్దంటే కన్నెపల్లికి కొంత దూరంలో కడితే మేడిగడ్డ బ్యారేజి లేకుండా నీళ్లు తీసుకోవచ్చని

మిగతా 2 లో

## విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో

# ఆన్‌లైన్‌లో ఫలితాలు




ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో ఆన్‌లైన్‌లో ఫలితాలు

పరీక్ష ఫలితాలను ఆన్‌లైన్‌లో పొందెందుకు విద్యాశాఖ చర్యలు

ఇప్పటికే 1నుంచి 9వ తరగతి విద్యార్థుల మార్కులు నమోదు

బుధవారం నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): పాఠశాల విద్యార్థుల పరీక్ష ఫలితాలను ఆన్‌లైన్‌లో అందించేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంది. ఇప్పటికే 1నుంచి 9వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు (ఎస్‌ఏ-2) నిర్వహించగా ఫలితాలు వెల్లడించేందుకు విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. అయితే గతంలో కంటే భిన్నంగా విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులను ఆన్‌లైన్‌లో అందించేలా రాష్ట్ర విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. మంగళవారం పాఠశాలలకు చివరి రోజు కావడంతో విద్యార్థులకు టీచర్లు ఆన్‌లైన్ ప్రగతి పత్రాలను అందజేశారు. విద్యార్థులకు ఈ నెల 15నుంచి 21వరకు ఎస్‌ఏ-2 పరీక్షలు జరిగాయి. ఇప్పటికే ఎఫ్‌ఏ 1, 2, 3, 4 ఫలితాలతోపాటు ఎస్‌ఏ -1 ఫలితాలను ఆన్‌లైన్‌లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నమోదు చేశారు. ఎఫ్‌ఏ - 2 జవాబు పత్రాలను

మిగతా 2 లో




## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న ఉద్యోగులపై

# ఈసీ కొరడా

పలుమార్లు అదేశించినప్పటికి ఎన్నికల విధులకు గైర్హాజరు

40 మంది ఉద్యోగులపై సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

హైదరాబాద్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): ఎన్నికల విధులకు హాజరుకాకండా నిర్లక్ష్యం వహిస్తున్న జీహెచ్ఎంసీ ఉద్యోగులపై ఈసీ కొరడా ఝులిపించింది. పలుమార్లు అదేశించినప్పటికి జీహెచ్ఎంసీ పరిధిలో వివిధ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులు ఎన్నికల విధులకు గైర్హాజరయ్యారు. ఈ క్రమంలో ఈసీ చర్యలు చేపట్టింది. 40 మంది ఉద్యోగులపై సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు జీహెచ్ఎంసీ అడిషనల్ ఎలక్షన్ కమిషనర్ మంగతాయారు. ఆమె ఫిర్యాదు మేరకు 40 మంది ఉద్యోగుల పై సెక్షన్ 134 కింద కేసు నమోదు చేశారు సైఫాబాద్ పోలీసులు. హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్‌తో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, అత్యంత పారదర్శకంగా నిర్వహించడానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై మాట్లాడారు.

## రేవంత్ రెడ్డి మోడీపై వాఖ్యలకు స్పందించిన రఘునందన్ రావు



మోడీ వెన్నులో వణుకు పుట్టడం రేవంత్ రెడ్డి వెళ్లి చూశారా

రేవంత్ రెడ్డిని మోడీ కాలి గోటి వెంట్రుకతో పోల్చిన రఘునందన్

హైదరాబాద్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): మోడీ వెన్నులో వణుకు మొదలైందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఘాటుగా

మిగతా 2 లో




## నేడు విడుదల కానున్న ఇంటర్మీడియట్ ఫలితాలు

ప్రకటన విడుదల చేసిన ఇంటర్ బోర్డు కార్యదర్శి

ఉదయం 11 గం.కు ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు ఒకేసారి విడుదల

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి ప్రకటన చేశారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఇంటర్ ఫస్టియర్, సెకండియర్

మిగతా 2 లో

## కవిత కస్టడీని మరో 14 రోజులపాటు పొడిగింపు

**మొదటి పేజీ తరువాయి**

ఆమె జ్యూడీషియల్ కస్టడీ ముగియగా తీహార్ జైలు నుంచి ఆమెను వర్చువల్‌గా కోర్టు ముందు హాజరు పరిచారు. అయితే కస్టడీ పొడిగించాలంటూ ఇటు ఈడీ, అటు సీబీఐ కోరడంతో కోర్టు అందుకు అంగీకరించింది. మరోవైపు కస్టడీ పొడిగింపు అవసరం లేదని, ఈడీ కొత్తగా ఏ అంశాలను జత చేయలేదని కవిత తరఫు న్యాయవాది వాదించారు. అయితే ఆమె బయటకు వస్తే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, కేసు విచారణ పురోగతిపైనా ప్రభావం ఉంటుందని ఈడీ తరఫు న్యాయవాది సీబీఐ ప్రత్యేక న్యాయస్థానాన్ని కోరారు. అయితే సాక్ష్యాలను తారుమారు చేస్తారని అరెస్ట్ చేసిన రోజునుంచి ఆరోపిస్తున్నారు, కొత్తగా ఏమీ చెప్పడం లేదంటూ కవిత తరపు న్యాయవాది రాణా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేసు దర్యాప్తు పురోగతిని ఈడీ కోర్టుకు అందజేసింది. అంతేకాదు 60 రోజుల్లో కవిత అరెస్ట్ పై ఛార్జిషీట్ సమర్పిస్తామని ఈ సందర్భంగా ఈడీ కోర్టుకు తెలిపింది. దీంతో మే 7 వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తున్నట్లు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది.

## మేడిగడ్డ బ్యారేజికి పిల్లర్లు కుంగుబాటుపై కేసీఆర్ వివరణ

**మొదటి పేజీ తరువాయి**

ఇంజనీర్లు చెప్పారని ఆనాటి పరిస్థితులను కేసీఆర్ తెలిపారు. దాని ప్రకారమే మేడిగడ్డ బ్యారేజి కట్టామని ఇప్పుడు కూడా బ్యారేజి లేకుండానే నీళ్లు తీసుకుంటున్నామని తెలిపారు. దీనికి మేడిగడ్డ అవసరం లేదని మేడిగడ్డ బ్యారేజికి సంబంధం లేకుండా వందల టీఎంసీలు తీసుకోవచ్చని. తీసుకున్నాం కూడా అని తెలిపారు. గోదావరిలో 50 వేల క్యూసెక్కుల వరద వస్తే పంప్‌హౌస్ రన్ అవుతుంది. అలా ఏడాదిలో నాలుగు నెలలు ఉధృతి ఉంటుంది. అప్పుడు ఎంతైనా నీళ్లు ఎత్తుకోవచ్చు. మేడిగడ్డ బ్యారేజికి 80కి పైగా గేట్లు ఉంటాయి. గోదావరికి వరద వస్తున్న సమయంలో అన్ని గేట్లు ఎత్తేస్తారు. గోదావరి నది ఫ్రీగా ప్రవహిస్తూనే ఉంటుంది. అప్పుడు అందినంత వరకు పంప్‌హౌస్ నుంచి వాడుకుంటారు. అక్కడ 2200 క్యూసెక్కుల కెపాసిటీ ఉన్న 17 పంప్ సెట్లు న్నాయి. వాటిలో ఎన్ని అవసరం ఉంటే అన్ని వాడుతుంటాం. సెప్టెంబర్‌లో వర్షాలు తగ్గుముఖం పడుతాయి. అప్పుడు మొత్తం గేట్లు మూసివేయకుండా అటు, ఇటు చివరలో నాలుగు గేట్లు తెరిచి ఉంచుతారు. ఈ గేట్ల ద్వారా వచ్చిన నీరు వచ్చినట్లు వెళుతాయి. నదీ ప్రవాహాన్ని బట్టి ఒక్క గేటు కూడా తెరిచి ఉంచుతాం. ఫిబ్రవరిలో కూడా 30, 40 క్యూసెక్కుల ప్రవాహం వస్తుంటుంది. అప్పుడు కొంత ఉంచుకుంటూ పంప్‌హౌస్‌లు రన్ చేస్తుంటాం. ఇక్కడ ఉన్న కిటుకు ఇది. ఎండాకాలంలో రెండో పంట సమయంలో సాగు నీరు, మంచి నీటి కోసం ఇది ఉపయోగపడుతుంది. వరద ఉండే టైమ్‌లో ఎంతైనా ఉపయోగించుకోవచ్చు. అక్కడ మూడు బ్యారేజిలు కట్టినం. 16 టీఎంసీలు, 7 టీఎంసీలు, 11 టీఎంసీలు ఉంటాయి. మీద ఎల్లంపల్లి బ్యారేజిలో 20 టీఎంసీలు ఉంటాయి. దీని మీద మిడ్ మానేరు, రిజర్వాయర్లు ఉంటాయి. అని కేసీఆర్ తెలిపారు. మేం 14 టీఎంసీలు పెట్టిన ప్రాణహిత చేవెళ్ల నుంచి 147 టీఎంసీల రిజర్వాయర్ కట్టినం. ఈ 147 టీఎంసీల రిజర్వాయర్లు క్షేమంగా ఉన్నాయి. 200 కిలోమీటర్ల టన్నెల్స్ క్షేమంగా ఉన్నాయి. బ్రహ్మాండమైన సర్జ్‌పూల్స్ ఉన్నాయి. 1500 కి.మీ. కాలువలు కట్టినం. అవి క్షేమంగానే ఉన్నాయి. మూడు బ్యారేజిల మీద కట్టిన అన్ని పిల్లర్లు క్షేమంగానే ఉన్నాయి. అట్లనే కాల్వల మీద కట్టిన బ్రిడ్జిలు, వాటికింద కట్టిన వందలాది పిల్లర్లు మంచిగనే ఉన్నాయి. అనేక పంప్‌హౌస్‌లు బ్రహ్మాండంగానే పనిచేస్తున్నాయి. ఒక్క మేడిగడ్డ బ్యారేజిలోని ఏడో బ్లాక్‌లో 10 పిల్లర్లు ఉన్నాయి. వాటిలో రెండు పిల్లర్లు కొంచెం ఎక్కువ, మూడో పిల్లర్ కొంత కుంగినయ్. ఇవి ఎన్నికల ముందే కుంగినయ్ అని కేసీఆర్ తెలిపారు. పిల్లర్లు ఎందుకు కుంగినయ్ ఏమైందని అక్కడి అధికారులను అడిగితే జరిగింది చెప్పారని కేసీఆర్ తెలిపారు. అంతకుముందు సంవత్సరం 28 లక్షల క్యూసెక్కుల భయంకరమైన వరద వచ్చింది. అప్పుడే కన్నెపల్లి పంప్‌హౌజ్ మునిగింది. దాన్ని రిపేర్ చేసుకున్నాం. ఆఫ్‌లైన్ ఎప్పటికప్పుడు సరి చేయాలి. వీటికోసమే ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కోసం ఈఎన్‌సీ పోస్టు క్రియేట్ చేసి నాగేందర్‌కు బాధ్యతలు అప్పగించాం. అక్కడ ఉండే సీఈ ఆ మెయింటెన్ చేయాలి, దాన్ని సర్దాలి. కానీ అది సర్దకపోవడంతో దాని కింద ఉన్న ఇసుక కుంగి కొంచెం క్రాక్ వచ్చింది. అది కూడా ఒక్కటే బ్లాక్‌లోనే. కాంగ్రెసోళ్లు ఏమనుకున్నారు మేం అట్నే వదిలేస్తాం కేసీఆర్‌ను బద్నాం చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేయాలి బీఆర్ఎస్‌ను బద్నాం చేయాలనే దురుద్దేశంతో ఉన్నారు. అప్పటికే 8, 10 వేల క్యూసెక్కుల నీరు పోతా ఉంది. ఆ ఇసుకలో కాపర్ డ్యామ్ వేసిన ఇక్కడ పంప్‌లు గుంజుతాయి. దాంతో ఎప్పటికప్పుడు నీటిని నింపాల్సి ఉండే. కానీ వాళ్లు మొత్తం బ్యారేజి కొట్టుకుపోతుందని అనుకున్నారు. ఇప్పుడు ఆ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఒక్క బ్లాక్‌ను రిపేర్ చేయకపోయినా మిగిలిన బ్లాక్‌లు వందేళ్లు అయినా పనిచేస్తాయి. అని కేసీఆర్ అన్నారు. చిల్లర రాజకీయం కోసం కాళేశ్వరం ప్రాజెక్టును బలి చేస్తామంటే ఎలా ఊరుకుంటాం టన్నెల్స్‌కు ఏమైనా అయ్యిందా.. కాల్వలకు ఏమైనా అయ్యిందా.. పంప్‌హౌస్‌లకు ఏమైనా అయ్యిందా.. బ్యారేజిలకు ఏమైంది.. అక్కడ ఎంత వెర్రి చేతలు అక్కడ గ్రౌటింగ్ ప్రతి సంవత్సరం చేయాలి. నదుల మీద ఉండే బ్యారేజిలు, రిజర్వాయర్లకు ఎప్పటికప్పుడు మెయింటైన్ చేస్తూనే ఉండాలి. ఆ మెయింటెనెన్స్ నిర్లక్ష్యం చేస్తే ప్రాజెక్టు లేచి పోతుందన్నారు. అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో ఆన్‌లైన్‌లో ఫలితాలు

**మొదటి పేజీ తరువాయి**

ఉపాధ్యాయులు ఏరోజుకారోజు మూల్యాంకనం పూర్తి చేశారు. విద్యార్థులకు వచ్చిన మార్కులను ఐఎస్ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేశారు. గతంలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను పాఠశాల చివరి పని దినం రోజు అందజేసేవారు. ఈ పర్యాయం ఆన్‌లైన్‌లో ప్రగతి పత్రాలను డౌన్‌లోడ్ చేసి పూర్తి సమాచారంతో అందజేయనున్నారు. విద్యార్థికి సంబంధించిన పూర్తి వివరాలు సంవత్సరంలో నిర్వహించిన ఎఫ్ఏ %-% 1, 2, 3, 4తోపాటు ఎస్ఏ %-% 1, 2 ఫలితాలతో ఆన్‌లైన్ ప్రగతి పత్రం ఉండనుంది. అది విద్యార్థులకు ఎప్పుడైనా అందుబాటులో ఉండనున్నది. గతంలో ప్రోగ్రెస్ కార్డులను విద్యాశాఖ సమగ్రశిక్ష నుంచి సరఫరా చేసేది. ప్రస్తుతం వాటి సరఫరా లేకపోవడంతో గత సంవత్సరం ఆన్‌లైన్ ప్రగతి ప్రతాల పంపిణీకి చర్యలు తీసుకోగా పూర్తి స్థాయిలో అమలు కాలేదు. ఈ పర్యాయం పూర్తిగా అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. విద్యార్థి ప్రస్తుతం చదివే బడి వదిలి కొత్త పాఠశాలకు వెళ్లే సమయంలో టీసీతోపాటు ఆన్‌లైన్ ప్రగతి పత్రం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డౌన్‌లోడ్ చేసి సంతకం చేసి అందజేయాల్సి ఉంటుంది.

**బుధవారం నుంచి వేసవి సెలవులు**

1నుంచి 9వ తరగతి చదివే విద్యార్థులకు ఈ నెల 24నుంచి వేసవి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించింది. తిరిగి జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. 48 రోజుల పాటు సెలవులు వస్తుండగా పాఠశాలలకు మంగళవారం చివరి పని దినంగా చెప్పవచ్చు. జూన్ మొదటి వారం నుంచే బడిబాట కార్యక్రమం చేపట్టాలని విద్యాశాఖ భావిస్తుంది.

**విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రగతి పత్రాలు అందజేయాలి**

రాష్ట్ర విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉత్తర్వుల మేరకు అన్ని పాఠశాలల్లో 1నుంచి 9వ తరగతి విద్యార్థులకు (2023-24) ఆన్‌లైన్ ప్రగతి పత్రాలు (ప్రోగ్రెస్ కార్డులను) అందజేయాలి. ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసిన ప్రగతి పత్రాలపై ప్రధానోపాధ్యాయులు సంతకం చేసి ఇవ్వాలి. ఈ పత్రాలు విద్యార్థుల ఫలితాలకు దర్పణంగా నిలుస్తాయి. విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా జిల్లాలో అందరి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్‌కు నాంది పలికేలా చర్యలు తీసుకుంటున్నాం అని విద్యాశాఖ వెల్లడించింది.

## రేవంత్ రెడ్డి మోడీపై వాఖ్యలకు స్పందించిన రఘునందన్ రావు

**మొదటి పేజీ తరువాయి**

స్పందిచారు. మోడీ వెన్నులో వణుకు పుట్టడం రేవంత్ రెడ్డి వెళ్లి చూశారా అని, రేవంత్ రెడ్డి అనేటోడు మోడీ కాలి గోటి మీద ఉండే వెంట్రుకతో కూడా సమానం కాదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కూడా కేటీఆర్ లాగా మోడీని తిట్టి పెద్దోడు అనిపించుకుందామని అనుకుంటాన్నాడెమో మోడీ కేడీ ఈడీ బోడీ అని తిట్టిన కేటీఆర్ పరిస్థితి ఏమైందో చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి కూడా అదే గతి పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి అహంకార పూరితమైన మాటలు బంద్ చేయాలని, కాంగ్రెస్ పార్టీకి ట్రిబుల్ డిజిట్ దాటే అవకాశం లేదని, ఈ మాట వాళ్ల దీదీయే చెబుతుందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ లాగే ఓడలో ఉన్నప్పుడు ఓడ మల్లన్న, ఓడ దాటాక బోడ మల్లన్న అంటారని, ఈ జాతి లక్షణాలు ఎవరికి మంచివి కాదని, తెలంగాణ సమాజం స్వాగతించదన్నారు. అలాగే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాణేనికి రెండు బొమ్మలు అని, దురదృష్టవశాత్తు పైకి ఎగరేసినప్పుడు ఒకటే కనిపిస్తుందని, కనపడదాన్ని ఇంకోటి కాపాడుతుందని రఘునందన్ రావు అన్నారు. అంతేగాక తనకు గడీలు ఉన్నాయని చెబుతున్నారని, అది ఎక్కడ ఉందో చూపిస్తే ఆయనకే రాసిస్తానని ఆఫర్ ఇచ్చారు. అలాగే మెదక్ కు బీజేపీ ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారని, దానిపై ఓ పుస్తకం తయారు చేయించానని, అది ఆయనకే కొరియర్ లో తన సొంత ఖర్చుతో పంపిస్తున్నానని చదువుకోవాలని సూచించారు.

# రాష్ట్రంలో గణనీయమైన సవాళ్ల మధ్య ఆర్టీఐ యాక్ట్

**మొదటి పేజీ తరువాయి**

చేయడానికి పౌరులను అనుమతిస్తుంది. సమాచార హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)కి అనుగుణంగా ఈ చొరవ ఉంది. ఈ ప్రయత్నాలు ఉన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ (TSIC) గణనీయమైన సంఖ్యలో కేసులతో పోరాడుతోంది. డిసెంబర్ 31, 2023 నాటికి, 7,537 అప్పీళ్లు మరియు 4,591 ఫిర్యాదులతో సహా 12,128 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రతీ రోజు వస్తున్న పిర్యాదులు, అప్పిళ్ల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. ప్రతి సంవత్సరం అప్పీళ్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఫిబ్రవరి 26, 2022 నుండి TSICని పునర్నిర్మించడంలో ప్రభుత్వాల జాప్యం ఈ సమస్యకు ప్రధాన కారణం.



**కమిషనర్ల భర్తీ ఆలస్య ప్రభావం**

RTI అప్పీళ్లు మరియు ఫిర్యాదులను ప్రాసెస్ చేయడంలో జాప్యం పౌరుల కీలకమైన సమాచారాన్ని పొందగల సామర్థ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. ఇది సమాచార హక్కు చట్టం యొక్క సారాంశాన్ని బలహీనపరుస్తుంది, ఇది సమాచారాన్ని సకాలంలో పొందలేకుండా చేస్తుంది.

**నిమ్మకు నీరెత్తినట్టు ప్రభుత్వాల వైఖరి**

గత ప్రభుత్వం కమిషన్లో కమిషనర్ల పదవీ కాలం అయ్యిన అర్థ సంవత్సరానికి నత్త నడకన అది కూడా ప్రజా సంఘాలు, తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ కల్పించికోవడం వల్ల నియామక ప్రక్రియకు సంబంధించి ప్రక్రియ మొదలు పెట్టింది. అది కాస్త గత ప్రభుత్వ హయాంలో 10 నెలలు పూర్తి అయినా కూడా పూర్తి స్థాయి నియామక ప్రక్రియ జరగక పోయింది. ఈ జాప్యానికి, నిర్లక్షానికి కేవలం రాజకీయ ఎత్తుగడలే కారణమని పలువురు మేధావులు, ప్రజా సంఘాలు, ఆక్టివిస్టులు, అప్పటి ప్రతిపక్షాలు అభిప్రాయ పడ్డాయి. ఇటీవల ముగిసిన సాధారణ ఎన్నికల అనంతరం తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం, డిసెంబర్ 2023 నాటికి, ప్రధాన సమాచార కమిషనర్ మరియు ఇతర సమాచార కమిషనర్లను ఎంపిక చేయడానికి బాధ్యత వహించే కమిటీని ఏర్పాటు చేయడానికి హైకోర్టులో ఆరు వారాల సమయం కోరింది. సంవత్సరం ప్రారంభంలో దాఖలు చేయబడిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలకు ప్రతిస్పందనగా ఈ చర్య వచ్చింది, పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడం మరియు కమిషన్‌ను పునర్నిర్మించడం యొక్క ఆవశ్యకతను హైలైట్ చేసింది. ఐనప్పటికి గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సమాచార కమిషన్లో కమిషనర్లు లేక సుమారు 14 నెలలు గడుస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సుమారు 4 నెలలు గడుస్తున్నా.. కోర్టు కల్పించుకున్నా మాకేం పట్టదన్నట్టుగా వ్యవహరిస్తునది. చట్టబద్ధత గల చట్టాన్ని అమలు చేయడంలో.. పౌరుల హక్కును పొందుటలో తగు సత్వర చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్య వైఖరితో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి.

### సమాచార జాప్యంతో బలహీనపడుతున్న స.హ చట్టం

**చట్టం యొక్క స్ఫూర్తిని సమర్థించేలా ప్రభుత్వం వ్యవహరించాలి**

**ఆర్టీఐ సంరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శేఖర్**



తెలంగాణలో సమాచార హక్కు చట్టం అమలు పక్కదారిలో ఉంది. టీఎస్ఐసీని పునర్వ్యవస్థీకరించి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించడానికి ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టడం అత్యవసరం. RTI చట్టం యొక్క స్ఫూర్తిని సమర్థించేలా రాష్ట్రం ప్రభుత్వం వ్యవహరించాలి. గత 14 నెలలుగా రాష్ట్ర స్థాయి పరిశీలకులు, పర్యవేక్షకులు లేక అనేక చోట్ల పీఐఓలు నిర్లక్ష్యం వ్యవహరిస్తుండడంతో చట్టబద్ధంగా, నిబంధనలకు అనుగుణంగా అందాల్సిన సమాచారం రాకపోవడంతో పౌరులు హక్కు పొందలేని పరిస్థితి నెలకొన్నది. ఈ సందర్భంగా చట్టం బలహీనపడుతూ నిర్వీర్యం అవుతున్నది. కావున ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోని ఈ చట్టం అమలుకు కమిషనర్లను నియమించుటకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం తప్పనిసరిగా ఉన్నది.

## లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్న కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి**

రోజులపాటు కొనసాగనున్నది.

**17 రోజులు యాత్ర**

బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని ఇక హోరెత్తించనుంది. ఈ నెల 24 నుంచి పార్టీ అధినేత కేసీఆర్ రోడ్డుషో ప్రారంభమవుతుంది. అందుకు పార్టీ అధిష్టానం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే రోడ్డుమ్యాప్‌ను సిద్ధం చేశారు. మార్చి 10 వరకు మొత్తం 17 రోజుల పాటు యాత్ర కొనసాగనుంది. అయితే కేసీఆర్ తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం ఒంటి గంటకు బస్సుకు పూజలు చేసి స్టార్ట్ కానున్నారు. మిర్యాలగూడకు చేరుకొని సాయంత్రం 5.30 గంటలకు రోడ్డుషోను ప్రారంభించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కేసీఆర్ వెంట 100 వాహనాల్లో యువత, విద్యార్థి, పార్టీ నాయకులు తరలినున్నారు. యాత్ర ముగిసే వరకు వాహన శ్రేణి కేసీఆర్ వెన్నంటి ఉంటారు. 17 పార్లమెంటు సెగ్మెంట్లలో ఈ కాన్వాయి ప్రచారంలో పాల్గొంటుంది. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 5 నుంచి 10 వాహనాల్లో విద్యార్థి నాయకులు తరలివెళున్నారు. ఒక్కో వాహనంలో ఐదుగురు ఉంటారని సమాచారం. పార్టీ నాయకులు సైతం ఒక్కొక్కరు 10కిపైగా వాహనాలు ఏర్పాటు చేసినట్లు సమాచారం. గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నేతలు సైతం కేసీఆర్ వెంట రోడ్డుషోలో పాల్గొంటారని సమాచారం. అందుకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు బసకు సంబంధించిన ఏర్పాట్లపైనా పార్టీ నేతలు నిమగ్నమయ్యారు.

**100 మందికి పైగా వలంటీర్లు**

కేసీఆర్ రోడ్డు షోలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు పార్టీ అధిష్టానం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. కేసీఆర్ ప్రధానప్రతిపక్ష నేతగా ఉన్నప్పటికీ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో సెక్యూరిటీ తక్కువగా ఉంది. నల్లగొండ, కరీంనగర్‌లో ఎండిన పంటపొలాల సందర్శకు వెళ్లినప్పుడు, సంగారెడ్డి సభల సమయంలోనూ జనం వచ్చి మీదపడకుండా అడ్డుకునేందుకు బౌన్సర్లను ఏర్పాటు చేశారు. అయితే వారితో ఎన్నికల సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని భావించిన పార్టీ చురుకైన పార్టీ యువనేతలను వలంటీర్లుగా వినియోగించుకోవాలని భావిస్తుంది. అందుకు 100 మందికి పైగా కేసీఆర్ రోడ్డు షో సమయంలో బస్సు చుట్టూ ఉండేలా చర్యలు తీసుకుంటుంది. ఎక్స్ ఆర్మీకి చెందిన వారు 50 మందితో సెక్యూరిటీ ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపడుతోంది.

**అత్యవసర పరిస్థితిని బట్టి రూట్ ఛేంజ్**

రూట్ మ్యాప్ ప్రకారం కేసీఆర్ రోడ్డుషో కొనసాగుతుంది. అన్ని నియోజకవర్గాలను కలుపుతూ 17 రోజులపాటు కొనసాగనుంది. ఎక్కడైతే పార్టీ బలహీనంగా ఉంటుందో కేడర్ నైరాశ్యంలో ఉంటుందో అక్కడ జోష్ నింపేందుకు, కేడర్‌ను ఎన్నికలకు సన్నద్ధం చేసేందుకు రోడ్డు షో కొనసాగనుంది. అయితే ప్రస్తుతం అకాల వర్షాలు వస్తున్న తరుణంలో పంటనష్టం, తోటల నష్టం జరిగితే వాటి పరిశీలన కోసం రూట్ మ్యాప్ ఛేంజ్ అవుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత రూట్ మ్యాప్ ప్రకారం ఉదయం రైతాంగ సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటన చేయనున్నారు. ఎండిన పంటపొలాల పరిశీలన, ధాన్యం కల్లాల సందర్శన, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శిస్తారు. సాయంత్రం నిర్వహించనున్న రోడ్డుషోలు, కార్నర్ మీటింగ్స్‌లో పాల్గొననున్నారు. అత్యవసరం అయితే రూట్ ఛేంజ్ చేయనున్నట్లు సమాచారం.


**ప్రభుత్వ సెక్యూరిటీ లేదు.. మీరే అండగా ఉండాలి**

కేసీఆర్ చేపట్టే రోడ్డు షోలో విద్యార్థి నాయకులు, నాయకులు అనుసరించాల్సిన వ్యూహాలపైనా సోమవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. విద్యార్థి నాయకులు, యువ నేతల సేవలను రోడ్డుషోలో వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. కేసీఆర్‌కు విధేయుడిగా ప్రతి ఒక్కరు పనిచేయాలని, ప్రజలు దూసుకురాకుండా అడ్డుకోవాలని, జెండా పట్టుకోవాలని సూచించారు. ప్రతి కారుకు పాసులు ఇస్తామని, ఐడీ కార్డులు కూడా జారీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. రోడ్డు షో పూర్తయ్యేవరకు కేసీఆర్ వెంటే ఉండాలని, ప్రభుత్వ సెక్యూరిటీ లేదు మీరే అండగా ఉండాలని కోరారు. సిద్దిపేట, మేడ్చల్, గజ్వేల్, సిరిసిల్ల నుంచి కూడా నేతలు రోడ్డు షోలో పాల్గొంటారని సూచించినట్లు తెలిసింది.

## ఎంపీ ఎన్నికల బరిలో నిలువనున్న బర్రెలక్క

**ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నట్లు ప్రకటన**

**కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు**



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): సోషల్ మీడియా స్టార్ కాస్త పొలిటికల్ స్టార్‌గా మారింది శిరీష అలియాస్ బర్రెలక్క. బర్రెలు కాస్తున్న ఫ్రెండ్స్ అనే వీడియోతో హల్ చల్ చేసిన శిరీష ఎవ్వరూ ఊహించని విధంగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి పాపులర్ అయ్యింది. గత ప్రభుత్వంపై నిరసనగా నిరుద్యోగుల తరుపున గళమెత్తింది. అవమానాలు, దాడులు కూడా ఎదుర్కొని నిలబడి నాగర్ కర్నూల్ జిల్లా కొల్హాపూర్ నియోజక (వర్గం నుండి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీకి దిగింది. ఉద్దంత రాజకీయ పండితులు సైతం ఈమే తెగువ చూసి ఆశ్చర్యపోయారు. ఓడిపోయినా ఆగిపోలేదు శిరీష. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రతిన పూనింది. అంతలో ఆమె పెళ్లి హడావుడిలో మునిగిపోయింది. గత నెలలో వెంకటేశ్ అనే వ్యక్తిని మనువాడింది. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట్లో హల్ చల్ చేసిన సంగతి విదితమే. అయితే పెళ్లైంది కదా ఇక పాలిటిక్స్‌కు మంగళం పాడేస్తుందని అనుకున్నారంతా. అంతలో ఎన్నికల నగారా మోగింది. ఎలాంటి పొలిటికల్ ప్రకటన లేకపోవడం అలాగే పెళ్లి వీడియోలతో సోషల్ మీడియాను అలర్ట్ చేస్తుండటంతో పోటీ చేయదు అని భావించారు. కానీ అనూహ్యంగా తాను ఎంపీ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నట్లు ప్రకటించింది. అందుకు తగ్గట్టుగానే ముందుకు సాగుతోంది. నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా పోటీకి దిగుతోంది బర్రెలక్క. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసింది. ఈ మేరకు అందరూ ఆశీర్వదించాలని పేర్కొంటూ వీడియోను పోస్టు చేసింది. పెద్ద మనసుతో మీరు నన్ను దీవించి, ఆశీర్వదించండి అంటూ కోరింది. ఇప్పటికే ఆమె ప్రచారం కూడా మొదలు పెట్టేసింది. దానికి సంబంధించిన వీడియోను కూడా నెట్టింట్లో పోస్టు చేసింది శిరీష. ఎంపీకి యుద్ధం మొదలు అయ్యింది అంటూ ప్రచారంలో పాల్గొన్న వీడియోను సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అలాగే తన లాంటి ఆశావాహులకు కూడా సలహాలు ఇస్తుంది. కొత్తగా నామినేషన్ దాఖలు చేయాలనుకున్న వారికి నామినేషన్ పత్రాలు ఎక్కడ లభిస్తాయి ఎలా వేయాలన్న సూచనలు కూడా చేసింది. మరి కొద్ది మంది యువతకు ప్రేరణగా నిలుస్తోంది ఈ యువ కెరటం. మొత్తానికి ఓడిపోయినా వెనక్కు తగ్గేది లే అంటోంది ఈ కొత్త పెళ్లి కూతురు. గత ఏడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కొల్హాపూర్ నుండి పోటీ చేసిన ఆమెకు 5,754 ఓట్లు వచ్చిన సంగతి తెలిసిందే.

## నేడు విడుదల కానున్న ఇంటర్మీడియట్ ఫలితాలు

**మొదటి పేజీ తరువాయి**

ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నట్టుగా తెలిపారు. ఇంటర్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజాలు ఇంటర్ ఫలితాలను విడుదల చేయనున్నట్టుగా చెప్పారు. ఇంటర్ ఫలితాలను https://tsbie.cgg.gov.in/, https://results.cgg.gov.in వెబ్‌సైట్‌లలో చెక్ చేసుకోవచ్చని తెలిపారు. ఇక, తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల కోసం లక్షలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది తెలంగాణలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షలు నిర్వహించారు. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ కలిపి 9.8 లక్షల మంది విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేశారు. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,521 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఇంటర్ పరీక్ష పత్రాల వాల్యూయేషన్ ఏప్రిల్ 10వ తేదీన ముగిసింది. అలాగే పున:పరిశీలన కూడా పూర్తైంది. ప్రస్తుతం మార్కుల నమోదుతో పాటు, ఎలాంటి సాంకేతికరపరమై ఇబ్బందులు రాకుండా జాగ్రత్తగా ఫలితాల డేటాను రూపొందించారు.

**ఇంటర్ మార్క్స్ ఎలా చెక్ చేసుకోవాలి**

ఇంటర్ ఫలితాలు వెలువడిన తర్వాత రిజల్ట్స్ ఎలా చెక్ చేసుకోవాలంటే విద్యార్థులు ఫలితాల కోసం అధికారిక వెబ్‌సైట్‌లు https://tsbie.cgg.gov.in/, https://results.cgg.gov.in మార్కుల మెమోల కోసం https://tsbie.cgg.gov.in/ResultMemorandum.do వెబ్‌సైట్లను సందర్శించాల్సి ఉంటుంది. https://tsbie.cgg.gov.in లోకి వెళ్లిన తర్వాత అక్కడ ఇంటర్ ఫలితాలకు సంబంధించి ఉన్న ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అప్పుడు రిజల్ట్స్ పేజ్ ఓపెన్ అవుతుంది. అప్పుడు అక్కడ విద్యార్థుల హాల్ టికెట్ నెంబర్‌తో పాటు అడిగిన సమాచారాన్ని ఎంటర్ చేయాలి. అనంతరం రిజల్ట్స్ లేదా సబ్మిట్ బటన్ మీద క్లిక్ చేయాలి. అప్పుడు స్క్రీన్ మీద విద్యార్థి పేరు, హాల్ టికెట్ నెంబర్ వివరాలతో పాటు ఫలితాలు కూడా కనిపిస్తాయి. ఆ తర్వాత ఫలితాలను డౌన్ లోడ్ చేసుకుని తదుపరి అవసరాల కోసం ప్రింట్ తీసుకోండి. ఇక, ఫలితాల వెల్లడి తర్వాత ఇంటర్ బోర్డు మార్కుల మెమోలను https://tsbie.cgg.gov.in/ResultMemorandum.doలో అందుబాటులో ఉంచనుంది. అందులో రిజల్ట్ ఈయర్, ఇంటర్ ఏ సంవత్సరం, కేటగిరి వంటి వివరాలను ఎంపిక చేసుకుని హాల్ టికెట్ ఎంటర్ చేసి గెట్ మెమో అనే ఆప్షన్ మీద క్లిక్ చేయాలి. అనంతరం మెమోను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కూడా ఉంటుంది.

## ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా

**మొదటి పేజీ తరువాయి**

రాజీనామా చేస్తావా అని హరీష్ మాట్లాడుతుండని పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేసుకుంటావా.. అని హరీష్ కు సీఎం రేవంత్ సవాల్ విసిరారు. ఈ సవాల్ కు హరీష్ సిద్ధమా.. అని అన్నారు. నేను కేసీఆర్ లాగా మాటలు చెప్పి తర్వాత వదిలేసే వాడిని కాదని నేను మాట ఇస్తే ఎలా ఉంటుందో పోయి మీ మామను అడుగు అంటూ చురకలంటించారు. సేవాలాల్ సాక్షిగా చెబుతున్నా పంద్రాగస్టులోగా రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు గెలిపిస్తే కేసీఆర్ లా తాము ఫామ్ హౌస్ లో పడుకుంటులేమని ప్రజల్లోకి వెళ్తూ సమస్యలను పరిష్కరిస్తున్నామాన్నారు సీఎం. పాలమూరు అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు కుట్ర చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ను దొంగ దెబ్బ తీయాలని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చూస్తున్నాయన్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే పాలమూరులో వందేళ్ల అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ చెప్పారు.

# బాజా శ్రీను ను పరామర్శించిన డాక్టర్ జి చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23(తీన్మార్ న్యూస్): చిలుకటోని పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుల బాజా శ్రీను ఎడమ కాలు తొడ భాగంలో రక్తం గడ్డకట్టడంతో ఆపరేషన్ చేసిన విషయము తెలుసుకున్న రాష్ట్ర టౌన్ ప్లానింగ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి, ఇట్టి విషయం తెలిసి హుటా హుటిన వనపర్తి ఏరియా ఆసుపత్రికి వెళ్లి బాజా శ్రీను ను పరామర్శించారు. ఒక నెల క్రితం వనపర్తి నుండి కొత్తకోట కు వస్తుండగా, కానయాపల్లి స్టేజి సమీపంలో కుక్క అడ్డం రావడంతో అదుపుతప్పి బైకు కింద పడడంతో బాజా శ్రీను ను తీవ్ర గాయాలయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో ఒక వారం రోజులు వనపర్తి ఏరియా ఆస్పత్రిలో ట్రీట్మెంట్ తీసుకున్న అనంతరం, ఈ మధ్యనే తిరిగి లెఫ్ట్ సైడ్ కాలు తొడ భాగంలో నొప్పి ఎక్కువ వస్తున్న కారణంగా, ఒక వారం క్రితం వనపర్తి ఏరియా ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేసుకోగా, లెఫ్ట్ సైడ్ తొడ భాగంలో రక్తం గడ్డ కట్టింది, ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచన మేరకు మూడు రోజుల క్రితం ఏరియా ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. ఆపరేషన్ చేసిన అనంతరం కొద్దిగా కోలుకుంటున్నాడు. ఇట్టి విషయం తెలుసుకుని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్



డాక్టర్ జి. చిన్నారెడ్డి హుటా హుటిన ఆసుపత్రికి వెళ్లి, భాజా శ్రీను ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా, అన్ని విధాలుగా తాను ముందుండి ట్రీట్మెంట్ విషయంలో రాజీపడనని, మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడున్న డాక్టర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సి. పెంటన్న యాదవ్, బాజా శీను కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో పోటీ తత్వం ఉన్నప్పుడే ప్రతిభ బయటకు వస్తుంది

**- ప్రధానోపాధ్యాయుడు పి. శంకర్ గౌడ్**

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23(తీన్మార్ న్యూస్): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మణిగిల్ల లో ఈరోజు ప్రధానోపాధ్యాయులు పి. శంకర్ గౌడ్, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. తరగతి వారీగా మొదటి ద్వితీయ స్థానాలలో నిలిచినటువంటి విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, బహుమతులు అందజేశారు. అదేవిధంగా అత్యధిక రోజులు పాఠశాలకు హాజరైన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు ఇచ్చారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విద్యార్థులకు సూచించారు. అడ్వాన్స్ తరగతులు, అభ్యాస దీపికలు ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. విద్యార్థులలో శశివర్ధిని, రాము,కావ్య, కీర్తన ప్రథమ బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు



పలుసా శంకర్ గౌడ్, ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వర్లు గౌడ్, నాగేశ్వరమ్మ, విష్ణువర్ధన్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్న మంత్రి సీతక్క

**- పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలి**

**- వెంకటాపూర్ మండల్ యూత్ అధ్యక్షుడు-కట్టె కోళ్ల వెంకటేష్**

వెంకటాపూర్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): బుధవారం కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, టిపిసిసి సభ్యులు మల్లాడి రామ్ రెడ్డి ల ఆదేశాల మేరకు మరియు యూత్ జిల్లా అధ్యక్షుడు రవి చందర్, ములుగు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ మండలం అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ, వెంకటాపూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ ల సూచన మేరకు మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటాపూర్ మండల కేంద్రము, నల్ల గుంట మరియు రామంజపూర్ గ్రామాలలో ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు వెంకటాపూర్ మండల్ ఇంచార్జ్ గొల్లపల్లి రాజేందర్, కుమార్ గౌడ్ ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు వెంకటాపూర్ మండల్ యూత్ అధ్యక్షుడు-కట్టె కోళ్ల వెంకటేష్ తెలియచేశారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ( సీతక్క) మరియు కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ లోకసభ యూత్ ఇన్చార్జి ధనసరి సూర్య మరియు లోకసభ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, విచ్చేస్తున్నట్లుగా తెలియచేశారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా, మండల,యువజన, బ్లాక్ కాంగ్రెస్, మరియు అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ అభిమానులు, సీతక్క అభిమానులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని వెంకటాపూర్ మండల్ యూత్ అధ్యక్షుడు-కట్టె కోళ్ల వెంకటేష్ కోరారు.

# మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జయరాములు స్మారకార్థం

**- ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ అతిథి గృహం**

**- పాత మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన టౌన్ హాల్ ను వినియోగంలోకి తీసుకురావాలి**

**- ఖిలపక్ష ఐక్యవేదిక పోరాటం**

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో కోట్లు పెట్టి కట్టిన పలు కట్టడాలు నిరుపయోగంగా మారాయి కనుక వెంటనే వాటిని ప్రజల అవసరాల కోసం వినియోగంలోకి తేవాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ లను కోరడం కోరారు. పేదవారికి నీడ లేదు కానీ పెద్ద పెద్ద కట్టడాలు మాత్రం వెలిశాయి. కానీ అవి నిరుపయోగంగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జయరాములు కనీసం తలుచుకొని ఈ నేతలు ఆయన పేరుపై ఉన్న అతిథి గృహాన్ని మాత్రం గుట్టుగా వేరే ఆఫీసులకు ఇవ్వడాన్ని ఖండిస్తున్నామని ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మరియు సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్ తెలిపారు. ఈ పార్లమెంటు ఎన్నికలు అయిన తర్వాత నైనా ఈ టౌన్ హాల్ ను జయ రాములు అతిథి గృహాన్ని, సమీకృత మార్కెటు హాల్ ను వినియోగంలోకి



తీసుకురావాలని లేనియెడల వనపర్తి లోని రాజీవ్ చౌక్ లో నిరవధిక నిరాహార దీక్షలు చేపడతామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. అంతేకాకుండా వందల మంది కార్మికులు పాత మార్కెట్ యార్డులో ఉదయం వచ్చి సాయంత్రం వరకు ఎండలో ఎండి వానలో తడుస్తున్నారని, వారికి కనీస నీడ కల్పించాలని, ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, టిడిపి రాష్ట్ర యువ నాయకులు కొత్త గోల్ల శంకర్, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, ఏడవెల్లి భాస్కర్, శివకుమార్, రాములు, గంజి హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

# మూగాజీవాలు మృతి చెందడంతో దిక్కు తోచనీ స్థితి లో యాజమాని

**- ప్రభుత్వం నుండి నాకు ఆర్థిక సహాయం అందచేయండి**

**- బత్తుల రాములు**

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం, వెల్టూర్ గ్రామానికి చెందిన బత్తుల రాములు ఒక నెల క్రితం జీవనోపాధి నిమిత్తం ఒక బర్రెను రూ. 86000/- కు తీసుకోన్నారు. ఆ బర్రె నెల క్రితం ఒక లేగా దూడకు జన్మనివ్వగా , సరిగ్గా ఒక వారం క్రితం పుట్టిన దూడ కూడ చనిపోయింది తర్వాత నాలుగు రోజులకు అప్పు, సప్పు చేసి తీసుకొచ్చిన బర్రె కూడా



అనారోగం తో చనిపోయింది. పాలను అమ్మి బతికే బత్తుల రాములు, దిక్కుతోచని స్థితిలో అయోమయంలో పడ్డాడు. జీవనోపాధి నిమిత్తం తీసుకొచ్చిన బర్రె చనిపోవడంతో, అప్పుచేసిన రూ. 86000/- వేల రూపాయలు ఎలా తీర్చాలంటూ లబోదిబో మంటున్నాడు. ప్రభుత్వం ఆదుకొని, ఆర్థిక ఇబ్బందులతో ఉన్న, నన్ను ఆదుకొని ప్రభుత్వ నాకు కొంత అయినా ఆర్థిక సాయం చేయ్యలని బాధితుడు బత్తుల రాములు ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నాడు.

# జర్నలిస్టులకు ఎమ్మెల్యే హామీ ఓట్ల కోసమేనా ..?

**- ఈసారైనా జర్నలిస్టుల అక్రిడిటేషన్ సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు ఇస్తారా**

**- ఎన్నికల సందర్భంలోని వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గుర్తుకొస్తాయా**

**- జర్నలిస్టుల అక్రిడిటేషన్ సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు పంపిణీ చేయగలరా**

**- గతంలో మంత్రి చేసిన తప్పిదం ఎమ్మెల్యే చేస్తారా**

**- ఎమ్మెల్యే వర్కింగ్ జర్నలిస్టుల ను గుర్తిస్తారా...?**

**- కాడె పాగు అశోక్ సీనియర్ జర్నలిస్ట్**

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23(తీన్మార్ న్యూస్): గత మాజీ మంత్రి ఎన్నికల సమయంలో వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ న్యాయం చేస్తానని చెప్పి మాట నెరవేర్చకుండా మాట తప్పిన మంత్రిగా నిలబడిపోయారు. వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మొన్న జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో అందరి జర్నలిస్టులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది గత పాలకులు చేసిన తప్పిదమే ఈ ఎమ్మెల్యే జర్నలిస్టులకు న్యాయం చేస్తాడా అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని కాడె సీనియర్ జర్నలిస్టు పాగు అశోక్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు సమయంలో వనపర్తి జర్నలిస్టులు గుర్తుకొచ్చారా అని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినప్పుడు జర్నలిస్టులకు అవి కల్పిస్తాం ఇవి కల్పిస్తాం కల్పిస్తామని హామీ ఇవ్వడం తప్ప నెరవేర్చిన ప్రభుత్వాలు లేవని బాధని వ్యక్తం చేశారు పత్రిక యజమాని నిబంధన విలేకరులపై రుద్ధి అక్రిడేషన్ ఎగనామం పెట్టారని ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతింటున్నాయని అన్నారు.

ఈ విధమైన వేతనాలు లేకుండా గౌరవప్రదమైన వృత్తిగా భావించి సామాజిక స్పృహతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలిసేలా ప్రజల పక్షాన నిలిచి ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్న పత్రికలకు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి భరోసా కల్పించాలని అన్నారు. గతంలో ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంలో జర్నలిస్టులు ఇళ్ల స్థలాల సమస్యపై జరిగిన తప్పిదం పై ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న మెగా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన సందర్భాలు ఉన్నాయి అప్పుడు ఆయన తన సొంత డబ్బులతో జర్నలిస్టులకు ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిస్తే తన సొంత ఖర్చులతో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని మాట ఇచ్చారు. ఆ విషయాన్ని గుర్తు చేస్తే నేను ఏ సందర్భంలో అలా చెప్పలేదని మాట మార్చిన సందర్భాలు కూడా ఉన్నాయి గత పాలకులు



ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించకుండా వారికి నచ్చిన మెచ్చిన వారికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ సంబంధం లేకుండా ఇష్టానుసారంగా తన నచ్చిన వారికి మెచ్చిన వారికి తొత్తులకు జర్నలిజం లో సంబంధం లేని వారికి ప్లాట్లు పంపిణీ చేసి తీవ్ర విమర్శలకు దారితీశాయి. ఇప్పటికైనా వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఇవన్నీ సమస్యలు గుర్తించి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని అలాగె ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు లబ్ధి చేకూర్చాలని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబంధించిన అర్హతులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా ఎమ్మెల్యే కృషి చేయాలని ఎవరో చెప్పిన మాటలు వినకుండా నిజమైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని, గత ప్రభుత్వ తప్పిదం పునరుద్ధం కాకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్సీ సభ్యులు తదితరులు, వర్కింగ్ జర్నలిస్టులు ఉన్నారు.

# జన జాతర బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి

**- కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకి సుదర్శన్ రెడ్డి పిలుపు**

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, అల్వాల్ గ్రామం నుంచి వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి నామినేషన్, జన జాతర బహిరంగ సభకు గ్రామ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల ప్రచారంలో భాగంగా బిజినేపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్లమెంటు ఎలక్షన్ లో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవిని కాంగ్రెస్ అధిష్టానం మంగళవారం నామినేషన్ వేయడం నియమించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల



రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని అనంతరం బిజినపల్లి మండల కేంద్రంలో సాయంకాలం భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఇట్టి బహిరంగ సభకు వనపర్తి శాసనసభ్యులు తూడి మెగాఘారెడ్డి ఆదేశానుసరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో పాటు అల్వాల్ గ్రామం నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేద్దాం అన్నారు.

# గురుకులంలో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించిన మేడి హరికృష్ణ

రామన్నపేట, ఏప్రిల్ 23(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారు. దీంతో వీరిని మంగళవారము ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ ఈ యొక్క రామన్నపేట ప్రాథమిక పాఠశాలలో 14 మంది గురుకుల పరీక్ష వ్రాయగా అందులో 10మంది విద్యార్థులకు గురుకులంలో సీట్లు సాధించారు. ఎలాంటి కోచింగ్ లేకుండా ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్యర్యంలో ఇచ్చిన స్టడీ మెటీరియల్ తో పాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పరీక్ష కు హాజరై సీటు సాధించడం అభినందనీయం అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు గురుకుల విద్య వరమని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పెద్దిరెడ్డి శంకర్ రెడ్డి, ఉ



పాధ్యాయులు జి. అడమ్మ, పి. భార్గవి, సంస్థ సభ్యులు, మరియు తల్లిండ్రులు పాల్గోన్నారు.

# జిల్లాలో విద్యార్థులకు సమగ్ర కంటి పరీక్ష కార్యక్రమం

ములుగు, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కమిషనర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు, జాయింట్ డైరెక్టర్, జాతీయ అందత్వ నివారణ కార్యక్రమము ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య విద్యార్థుల సమగ్ర కంటి పరీక్ష కార్యక్రమమునకు సంబంధించిన వివరాలు తెలుపుతూ ములుగు జిల్లాలో ఈ నెల 8 నుండి 23 వరకు జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, బిసి హాస్టల్స్ , ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న ఒకటి నుండి పది తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరీక్షలు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం మరియు పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్స్ సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ములుగు జిల్లాలో





ములుగు మండలం, వెంకటాపూర్ మండలం, గోవిందరావుపేట మండలం, తాడ్వాయి మండలం, ఏటూరు నాగారం మండలం, నూగురు వెంకటాపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు వైద్యాధికారులచే నిర్వహించడం జరిగింది. ఇందులో మొత్తము 2647 కు గాను 1104 బాలురు 1543 బాలికలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. దృష్టిలోపం ఉన్న పిల్లలను గుర్తించడం జరిగింది. ఇందులో మొత్తము 119 కి కాను 39 మంది బాలురు 80 మంది బాలికలు వీరికి కళ్లద్దాలు అవసరమని నిర్ధారించి వారికి ప్రభుత్వం చే కళ్లద్దాలు ఇప్పించడానికి ఇండెంట్ పెట్టడం జరిగింది. ఇంకా విద్యార్థులకు సంబంధించి 19 మందికి కంటికి సంబంధించిన ఇతర సమస్యలను గుర్తించి వారిని ప్రాంతీయ కంటి ఆసుపత్రి వరంగల్ కు రెఫర్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ నరహరి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ స్వప్న, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సుజాత, డాక్టర్ వెంకటేష్ మరియు కంటి పరీక్షల నిపుణులు రాజన్న మరియు వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా పౌర సరఫరాల అధికారి



ములుగు, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఏటూరునాగారం డివిజన్ పరిధిలోని వాజేడు, వెంకటాపురం, మంగపేట మండలాలలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాలను బి. రాంపతి జిల్లా మేనేజర్ జిల్లా పౌర సరఫరాల అధికారి, ములుగు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా రైతులకు కనీస అవసరలైన త్రాగునీరు, టెంటు, కుర్చీలు తాత్కాలిక మరుగు దొడ్డి ఏర్పాటు చేయాలనీ, రైతులకు అవసరానికి అనుగుణంగా టార్పాలిన్ కవర్లు, ధాన్యం శుభ్రం చేసే యంత్రము, ఎలక్ట్రానిక్ కాంటా, తేమ కొలిచే యంత్రము, సరిపోను గోనె సంచులు అందుబాటులో ఉంచాలని, రైతులకు నాన్యత ప్రమాణాల ప్రకారం శుభ్రపరచి 17 శాతం తేమలోపు గల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో తెచ్చుటకు అవగాహన కలిపించాలని, నాన్యత ప్రమాణాల ప్రకారం ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటా వేసి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని, మిల్లులో దిగుమతి అయినా దాన్యానికి సంబందించిన వివరాలు వెంటనే %ట్రామీ% లో నమోదు చేసి తక్షణమే రైతులకు వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా చర్య తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు ఆదేశించటం జరిగినది. ఇట్టి విషయములో అలసత్వం జరిగితే అట్టి నిర్వాహకులపై చర్య తీసుకుంటామని ఆదేశించనైనది. అదేవిదంగా రైతులకు ఈ రబి 2023-24 సీజన్లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకొనుటకై జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ దిశ నిర్దేశనుసారంగా వివిధ శాఖల అధికారులు పని చేస్తున్నారని, రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుందని, ప్రతి గింజ మరియు చివరి రైతు వరకు కొంటామని రైతులకు భరోసా కలిపించారు. అకాల వర్షాలు వస్తున్నందున రైతులు అరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని తడవకుండా చూసుకోవాలని ధాన్యం నాన్యత ప్రమాణల ప్రకారం శుభ్రపరచి, 17 శాతం తేమ వచ్చే వరకు రైతు కల్లాలలో అరబెట్టుకొని తెస్తే అదేరోజు కాంటా పెట్టి మిల్లులకు తరలించుటకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలియపరిచారు. రైతులు దళారీలకు మోస పోకుండా, తక్కువ ధరకు ధాన్యం అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని, ఎటువంటి అపోహాలకు, నిరాశ నిస్పృహలకు గురి కావద్దని తెలియ పరిచారు. రైతులు కూడా చాలా సంతృప్తిని వ్యక్తపరచటం జరిగినది. ఈ కార్యక్రమంలో రాంచందర్ డిప్యూటీ తహసీల్దార్, ఏటూరునాగారం తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోలినోట్ పుస్తకాల పంపిణీ

**- ప్రపంచ పుస్తక దినోత్సవ సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు**



నేరేడుచర్ల, ఏప్రిల్ 23(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టుమదు అధ్యక్షతన క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి చార్టర్ ప్రెసిడెంట్ కె సీతారాం రెడ్డి నోట్ పుస్తకాల పంపిణీ ప్రారంభించారు.

ఈ నోట్ పుస్తకాల కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు సహకారంతో క్లబ్ సభ్యుల ఆర్థిక సహాయం మరియు స్థానిక దాతల సహకారంతో 15 వేల రూపాయల ఖరీదైన 315 నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం పాఠశాల యందు చేపట్టారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జెడ్ సి బట్టు మధు క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు చూచిరాత నైపుణ్యం పెరుగుట కొరకు దాతల సహకారంతో ఈ నోట్ పుస్తకాల పంపిణీ చేపట్టడం జరిగిందని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు సేవలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ కట్టా శ్రీనివాస్ రెడ్డి చాప్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారాం రెడ్డి, క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, క్లబ్ సభ్యులు మాతాంగి సైదులు, గంట రంగారెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణ రెడ్డి, క్లబ్ సభ్యులు లూకాస్ శ్రీనివాస్, రాచకొండ విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు రషీద్ ఖాన్, పద్మావతి, కృష్ణ, ప్రసాద్, పిడి రవి, కళ్యాణి, స్రవంతి, మాధవి, సరస్వతి, నగేష్, భవాని, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భోగారంలో మోటరు దొంగతనం చేస్తున్న ముగ్గురు వ్యక్తులు

**- వారిని గుర్తించి, పట్టుకుని పోలీసులకి అప్పగించిన గ్రామస్థులు**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



రామన్నపేట, ఏప్రిల్ 23(తీన్మార్ న్యూస్): భోగారంలోని వ్యవసాయ బాయి వద్ద విద్యుత్ మోటారు దొంగతనం చేస్తున్న ముగ్గురు వ్యక్తులను మంగళవారం స్థానికులు గుర్తించి, పట్టుకుని పోలీసులకు అప్పగించారు. దొంగతనంకి పాల్పడిన వారు నల్గొండ మండలం, దోమలపల్లి గ్రామానికి చెందిన శ్రీను(23), మునుగోడు మండలం, కొంపల్లి గ్రామానికి చెందిన మహేష్(22), రాంబాబు(22) లుగా గుర్తించారు. వీరు ముగ్గురు కలిసి మంగళవారం నాడు వేములకొండకు వెళ్లి అక్కడి నుండి స్వగ్రామానికి తిరిగి వెళ్తూ భోగారం గ్రామంలోని ఓ వ్యవసాయ బావి వద్ద ఉన్న మోటార్ ను చోరీ చేస్తుండగా స్థానికులు పట్టుకొని పోలీసు లకు అప్పగించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. వీరు ఎక్కడెక్కడ ఏమేమి దొంగతనాలు చేశారని, వీరి పాత నేర చరిత్ర ఏమైనా ఉన్నదా అనే తదితర విషయలు తెలియాల్సి ఉంది.

# గిరిజన తండాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ దే

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**





పరకాల, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేసి అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎల్గూరు స్టేషన్, నర్సనగర్, బిక్కోజీనాయక్ తండ గ్రామాలలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చింది. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందని విమర్శించారు. వరంగల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో గడప గడపకి తిరుగుతూ కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని పరిరక్షించాలి

**- ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గొడుకొండ్ల ప్రవీణ్**



యాచారం, ఏప్రిల్ 23(తీన్మార్ న్యూస్): భారతదేశమంతటా అక్టోబర్ 2005 లో ఏంతో ప్రతిష్టాత్మకంగా అమలులోకి వచ్చిన సమాచార హక్కు చట్టం -2005 ను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గొడుకొండ్ల ప్రవీణ్ అన్నారు. సమాచార హక్కు చట్టం యొక్క ప్రాథమిక లక్ష్యం పౌరులకు సాధికారత కల్పించడం,ప్రభుత్వ పనిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం, అవినీతిని అరికట్టడం మన ప్రజాస్వామ్యాన్ని నిజమైన అర్థంలో ప్రజల కోసం పనిచేసేలా చేయడం, ప్రభుత్వ కార్యకలాపాల గురించి పౌరులకు తెలియజేయడానికి ఈ చట్టం ఒక అస్త్రం అని ఆయన అన్నారు. నిబంధనల ప్రకారం మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలలో సమాచార హక్కు బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయడం తో పాటు నిర్ణీత గడువులో దరఖాస్తు దారులు అడిగిన సమాచారం ను ఇచ్చేలా అధికారులకు అవగాహన కల్పించాలి అని ఆయన అన్నారు. మండలం లో కొంతమంది అధికారులు తమ తమ కార్యాలయాలలో అందుబాటులో ఉన్న సమాచారం ను ఇవ్వడానికి కూడ కాలయాపన చేస్తూ దరఖాస్తు దారులకు గందరగోళానికి గురి చేస్తూ సమాచార హక్కు చట్టము లక్ష్యాన్ని నీరుగార్చే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా సమాచార హక్కు చట్టం నిబంధనలు పాటించని అధికారులపై గవర్నర్ కు, రాష్ట్ర సమాచార కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని యాచారం మండలంలో గతం లో జరిగిన అవినీతి అక్రమాల ను సమాచార హక్కు చట్టం ద్వారా బయటకి తీసి ప్రజల ముందు ఉంచుతామని సమాచార హక్కు చట్టము లక్ష్యాన్ని కాపాడడానికి ముందుంటామని ఆయన అన్నారు.

# చెరువులు శిఖం భూములు ఆక్రమించిన వారిపై కేసులు నమోదు

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



మంగపేట, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): గ్రామాలలో ఉండే చెరువుల శిఖం భూములు ఆక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ మంగపేట మండలంలోని అత్త - కోడలు చెరువుల శిఖం భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెరువు శిఖం భూములను పూర్తిగా సర్వే నిర్వహించాలని ఎవరైనా భూములను ఆక్రమించినట్లు తెలిస్తే వెంటనే వారిపై కేసులు నమోదు చేయాలని స్థానిక తహసిల్దార్ని ఆదేశించారు. సర్వే నిర్వహించిన అనంతరం చెరువు భూములకు సరిహద్దులు నిర్ణయించాలని ఆక్రమణకు గురికాకుండా చుట్టూ ట్రెంచ్ కొట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కమలాపురం మంగపేట గ్రామాల మధ్య గోదావరి నిర్మాణం లో భూములు కోల్పోయే రైతులతో మంగపేట తాహసిల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ గత సంవత్సరం భారీ వర్షాలకు ముంపుకు గురై చాల మంది రైతులు నష్టపోయారని మరల పునవృత్త కాకుండా, మంగపేట పుష్కర ఘాట్ నుంచి మూడు కిలోమీటర్ల మేరకు కరకట్ట నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయని నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని, రైతులు కరకట్ట నిర్మాణ పనులకు తరితగతిన ప్రారంభమగుటకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగపేట ప్రత్యేక అధికారి తుల రవి, ఇరిగేషన్ డి ఈ, ఆర్ రవి కుమార్, తహసిల్దార్ వీరస్వామి, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన పలువురు నాయకులు



గణపురం, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): గణపురం మండల కేంద్రంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరిన గణపురం గ్రామ మాజీ సర్పంచి నారగాని దేవేందర్ గౌడ్, గణపురం మండలం మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్ నాయకత్వంలో 50 మంది కార్యకర్తలతో పాటు మాజీ ఉపసర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్ తో కలిసి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిడిఎస్యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయండి

**- పిడిఎస్యూ రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకటరెడ్డి**




హన్మకొండ కేయు, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర స్థాయి జనరల్ కౌన్సిల్ ను ఏప్రిల్ 27న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు పిడిఎస్ రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ డిపార్ట్మెంట్ ఆవరణలో కౌన్సిల్ విజయవంతనికై గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ పద్మజా షా, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, ప్రొఫెసర్ వినాయక రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ పృథ్వీరాజ్, డాక్టర్ మంద వీరస్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొగిలి వెంకటరెడ్డి మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ వ్యవస్థలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేశారని అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానం పేరుతో చారిత్రక అంశాలను వక్రీకరిస్తూ దళిత గిరిజన, అనగారిన, మైనారిటీ వర్గాల ప్రజలను ద్వితీయ శ్రేణి పౌరులుగా కొనసాగించేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు భారతదేశాన్ని లౌకిక దేశంగా కాకుండా హిందూ మత రాజ్యాంగ మార్చేందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా బ్రాహ్మణీయ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురాబోతున్నారని విమర్శించారు. ప్రపంచంలో ఉన్నటువంటి దేశాలన్నీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధిలో పోటీ పడుతుంటే మన దేశంలో ఉన్నటువంటి బిజెపి పాలకులు మతం పేరుతో ప్రజల మధ్య వైశమ్యాలను సృష్టించి ప్రశ్నించిన ప్రజాస్వామిక వాదులపై ఫాసిస్ట్ క్రూర రాజ్యనిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని వీటికి వ్యతిరేకంగా రేపటి భవిష్యత్తు ను కాపాడుకోవడానికి విద్యార్థులంతా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఈ క్రమంలో భవిష్యత్తు విద్యార్థి ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడానికి విద్యారంగ సమస్యలపై చర్చించడానికి ఏప్రిల్ 27న జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ విజయవంతం చేయాలని విద్యార్థి శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ నగర అధ్యక్షులు రాచకొండ రంజిత్, యూనివర్సిటీ నాయకులు మర్రి మహేష్, వంశీ, సునీత, గణేష్, హైమ, ముషారఫ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# 31వ డివిజన్ లో సెప్టిక్ ట్యాంకుల సమస్యలు పరిష్కరించాలి

**- కమిషనర్ కి వినతిపత్రం అందజేత**



రామగుండం, ఏప్రిల్ 23(తీన్మార్ న్యూస్): 31వ డివిజన్ శివాజీ నగర్లోని సెంటర్ లో డ్రైనేజీ కుండీలు నిండిపోయి కొన్ని ఇళ్లల్లో సెప్టిక్ ట్యాంకులు నిండి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నమని స్థానిక బిఆర్ఎస్ యువజన నాయకుడు నంతాబాద్ కిరణ్ జీ కి అక్కడి స్థానికులు తెలుపగా వెంటనే జాతీయ మానవ హక్కులు మరియు న్యాయ ఉద్యమం జిల్లా అద్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్, జిల్లా లీగల్ సెల్ అద్యక్షులు నంతాబాద్ కిరణ్ జీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వనపాకల విజయ్ వెంటనే సమస్య పరిష్కారం కోసం కమీషనర్ ని త్వరగా పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. దానికి వారు స్పందించి ఇట్టి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు.

# చెక్ పోస్టులను తనిఖీ చేసిన అదనపు ఎస్పి

జగిత్యాల: జగిత్యాల జిల్లాకు అక్రమంగా డబ్బు, మద్యం,ఇతర వస్తువులు రానీయకుండా పకడ్బందీగా చెక్ పోస్టులను నిర్వహిస్తున్నట్లు అదనపు ఎస్పీ వినోద్ కుమార్ తెలిపారు. గండి హన్మాండ్లు, ఓబులపూర్ చెక్ పోస్టలను అదనపు ఎస్పీ వినోద్ కుమార్ తనిఖీ చేశారు. ఇబ్రహీంపట్నం, మల్లపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని గండి హన్మడ్లు, ఓబులపుర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల తనిఖీ అనంతరం అదనపు ఎస్పీ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్ పోస్టులు కీలకపాత్ర వ్యవహరిస్తాయని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా బోర్డర్ చెక్ పోస్టులను పకడ్బందీగా 24 గంటలు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లాలోనికి అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్ పోస్టును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాహన తనిఖీలు చేసిన వాహన నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించండంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిబ్బందికి సూచించారు.

# నాలుగు జిల్లాలకు వరంగల్ నియోజకవర్గం..?

వరంగల్: పార్లమెంట్ నియోజకవర్గం ఒక్కటే. కానీ ఆ నియోజకవర్గ నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉంది. ఇలా ఒకటి కాదు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు పార్లమెంటు నియోజకవర్గం నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్, మహబూబాబాద్ రెండుపార్లమెంటు నియోజకవర్గాలు ఉన్నాయి ఈ రెండు నియోజకవర్గాలు ఒకటి ఎస్సీ నియోజకవర్గం కాగా మరొకటి ఎస్టీ నియోజకవర్గం. ఒక్కొక్క పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. ఎస్టీ రిజర్వ్డ్ అయిన మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోకి మహబూబాబాద్, ములుగు, నర్సంపేట, భద్రాచలం పినపాక, ఇల్లంద, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం వస్తాయి. అయితే ఈ నియోజకవర్గాలన్నీ నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉండటం విశేషం. మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్, డోర్నకల్ ఉండగా వరంగల్ జిల్లా పరిధిలో నర్సంపేట, ములుగు జిల్లా పరిధిలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో భద్రాచలం, పినపాక, ఇల్లంద అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. ఈ ఏడు నియోజకవర్గాల్లో నర్సంపేట మినహా మిగితా ఆరు నియోజకవర్గాలు ఎస్టీ నియోజకవర్గాలు. ఇక వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి కూడా వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, స్టేషన్ ఘన్ పూర్, పాలకుర్తి, పరకాల, భూపాలపల్లి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. ఇందులో వర్ధన్నపేట, స్టేషన్ ఘన్ పూర్ ఎస్సి నియోజక వర్గాలు కాగా మిగితా ఐదు నియోజకవర్గాలు జనరల్ స్థానాలు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల పరిధిలో ఉన్నాయి. ఈ రెండు నియోజకవర్గాల్లో గెలిచిన ఎంపి లు నాలుగు జిల్లాల్లో ప్రోటోకాల్ తీసుకోవడంతోపాటు నాలుగు జిల్లాల అధికారులతో కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరం ఉంటుంది. ఒక్క జిల్లాలో ఉన్న రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు చిన్న జిల్లాల ఏర్పాటుతో నాలుగు, నాలుగు జిల్లాల పరిధిలోకి వెళ్ళాయి. 2014లో పది జిల్లాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ ఏర్పడే నాటికి సగటున 35 లక్షలకుపైగా జనాభా జిల్లాల్లో ఉండేది. 2016 అక్టోబరులో 30 జిల్లాలు ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత వనపర్తి, ములుగు, జోగులాంబ గద్వాలను ప్రత్యేక జిల్లాలుగా ఏర్పాటు చేసింది ప్రభుత్వం. దీంతో తెలంగాణలో జిల్లాల సంఖ్య 33కు చేరింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విభజన తర్వాత ఏడు జిల్లాల పరిధిలోకి వెళ్లింది. ఎంపీ ఏదైనా సమస్యను పరిష్కరించాలంటే ఐదు జిల్లాల అధికారులతో మాట్లాడాల్సి వస్తుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిషత్‌లో సభ్యుల సంఖ్య కేవలం ఐదు. వారిలో ఒకరు చైర్మన్ కాగా, మరొకరు వైస్ చైర్మన్‌గా ఉన్నారు. ఈ ఐదుగురితోనే జిల్లా పరిషత్ నడుస్తోంది. తెలంగాణలో జిల్లాల విభజన తర్వాత ఇలాంటి విచిత్రాలు చాలా చోటు చేసుకున్నాయి.

# ఉన్నత చదువులకు వెళ్లి మృత్యువాత

హైదరాబాద్, ఏప్రిల్ 19: ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన ఇద్దరు తెలుగు విద్యార్థులు అక్కడ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయారు. స్కాట్లాండ్ లో ఉన్నత చదువుల కోసం వెళ్లిన ఇద్దరు విద్యార్థులు స్నేహితులతో కలిసి ట్రెక్కింగ్ కు వెళ్లారు. అలా చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి కొట్టుకుపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలుగు రాష్ట్రాలకు చెందిన జితేంద్రనాథ్ కరుటూరి (26), చాణక్య బొలిశెట్టి (22) స్కాట్లాండ్ లోని డూండీ యూనివర్శిటీలో మాస్టర్స్ చదువుతున్నారు. బుధవారం సాయంత్రం ఇద్దరు స్నేహితులతో కలిసి పెర్త్ షైర్ లోని 'లిన్ ఆఫ్ తమ్మెల్'కు వెళ్లారు. రెండు నదులు కలిసే ఈ ప్రాంతంలో వీరు ట్రెక్కింగ్ చేస్తుండగా.. ప్రమాదవశాత్తు నీటిలో జారి పడి కొట్టుకుపోయారు. సమాచారం అందుకున్న అక్కడి పోలీసులు, సహాయక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని గాలింపు చేపట్టారు. అనంతరం కొద్ది దూరంలో వీరి మృతదేహాలను గుర్తించారు. వీరి మృతి విషయంలో ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు లేవని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఒకరు హైదరాబాద్ కు చెందిన వారు ఉండగా.. మరో విద్యార్థి ఏపీపి చెందిన వారు.అటు, ఈ ప్రమాదంపై లండన్ లోని భారత హైకమిషన్ అధికారి స్పందించారు. 'బుధవారం సాయంత్రం జరిగిన దుర్ఘటనలో ఇద్దరు తెలుగు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. భారత కాన్సులేట్ జనరల్ ఇరువురి కుటుంబాలకు సమాచారం అందించాం. యూకేలోని విద్యార్థుల బంధువలకు కూడా సమాచారం ఇచ్చాం. పోస్టుమార్టం తర్వాత మృతదేహాలను భారత్ కు పంపించే ఏర్పాట్లు చేస్తాం.' అని పేర్కొన్నారు.ఈ దుర్ఘటనపై స్పందించిన యూనివర్శిటీ ఆఫ్ డూండీ ప్రతినిధిగ్ర్భ్యాంతి వ్యక్తం చేశారు. 'ఇది మనందరికీగ్ర్భ్యాంతిని గురి చేసిన ఓ విషాద ప్రమాదం. అత్యంత క్లిష్ట సమయంలో మృతుల కుటుంబాలకు మేము అండగా ఉంటాం.' అని పేర్కొన్నారు. కాగా, జితేంద్రనాథ్ గతంలో అమెరికాలోని కనెక్టికట్ వర్శిటీలో చదివినట్లు తెలుస్తోంది. చాణక్య 2022లోనే హైదరాబాద్ జేఎన్టీయూలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్లు సమాచారం.

# 97 కోట్ల శిల్పాశెట్టి ఆస్తులు ఫ్రీజ్

ముంబై, ఏప్రిల్ 19, (న్యూస్ పల్స్): ఆర్థిక నేరాలకు పాల్పడే వారి పట్ల ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఏమాత్రం చిన్న లొసుగు దొరికినా వదిలిపెట్టడం లేదు. ఇటీవల ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దగ్గర నుంచి మొదలుపెడితే భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వరకు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఎవరినీ వదిలిపెట్టడం లేదు. అయితే తాజాగా ఈ జాబితాలో బాలీవుడ్ నటి శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్ కుంద్రా చేరారు. బిట్ కాయిన్స్ కు సంబంధించి చేసిన మోసంలో గతంలోనే ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో దర్యాప్తును ప్రారంభించారు. అంతేకాకుండా శిల్పా శెట్టి దంపతులపై చర్యలు ప్రారంభించారు. శిల్ప భర్త రాజ్ కుంద్రా కు చెందిన 97.79 కోట్ల స్థిర, చరాస్తులను అటాచ్ చేశారు. అందులో ముంబై మహానగరంలోని జుహు ప్రాంతంలో ఓ నివాస ఫ్లాట్ శిల్ప పేరు మీద ఉంది. దాంతోపాటు పూణేలో ఓ బంగ్లా, రాజ్ పేరు మీద ఉన్న ఈక్విటీ షేర్లను అటాచ్ చేసినట్టు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ప్రకటించారు.ముంబై నగరానికి చెందిన వేరియబుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ 2017 లో గెయిన్ బిట్ కాయిన్ పేరుతో మోసపూరిత పథకాన్ని నిర్వహించింది. బిట్ కాయిన్ లో పెట్టుబడులు పెడితే నెలకు పది శాతం లాభాలు వస్తాయని ఆశపెట్టింది. మల్టీ లెవెల్ పద్ధతిలో ఏజెంట్లను నియమించుకొని ముంబై, ఢిల్లీ మహానగరంలోని అమాయకుల నుంచి 6,600 కోట్లు వసూలు చేసింది. ఈ వ్యవహారం బయటకి రావడంతో.. ఆ సంస్థకు సంబంధించిన ప్రమోటర్లపై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు కేసు నమోదు చేశారు.ఈ వ్యవహారంలో అమిత్ భరద్వాజ్ కీలకంగా వ్యవహరించారు. అమిత్ నుంచి శిల్ప భర్త రాజ్ 285 బిట్ కాయిన్లు తీసుకున్నట్టు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల విచారణలో తేలింది. ఈ బిట్ కాయిన్ల ద్వారా రాజ్ ఉక్రెయిన్ లో మైనింగ్ ఫామ్ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించుకున్నట్టు సమాచారం. అయితే ఇప్పటికీ ఈ కాయిన్లు అతడి వద్ద ఉన్నాయని, ప్రస్తుత మార్కెట్ అంచనా ప్రకారం వాటి విలువ 150 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. ఈ క్రమంలోనే కేసు దర్యాప్తులో భాగంగా రాజ్ ఆస్తులను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు అటాచ్ చేశారు. దీంతో బాలీవుడ్ లో ఒక్కసారిగా కలకలం నెలకొంది.

# ఆపరేషన్ ఆకర్ష్.. ఫెయిలైందా...!?

## ముగ్గురితో ముగింపేనా

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ హైప్ ఇచ్చిన ఎమ్మెల్యేల చేరికల అంశం క్రమంగా బెదిరింపుల జాబితాలోకి చేరుతోంది. పార్లమెంట్ ఎన్నికలకంటే ముందే ఎమ్మెల్యేలను పెద్ద ఎత్తున చేర్చుకుంటామని బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటామని ప్రకటనలు చేశారు. కానీ ఇప్పుడు ప్రత్యేకమైన కారణాలతో చేరిన ముగ్గురు ఎమ్మెల్యేలు తప్ప మిగిలిన వారు వెనుకడుగు వేస్తున్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూడా చివరి క్షణంలో ఆగిపోయారు. తన మనవరాలితో తన తాత కాంగ్రెస్ పార్టీలో చేరడం లేదన్న ప్రకటన చేయించారు. ప్రభుత్వాన్ని కూల్చేస్తామన్న హెచ్చరికలు క్రమంగా పెరుగుతూండటంతో రేవంత్ రెడ్డి ముందు జాగ్రత్త పడుతున్నారు. మొదట్లో ఆయన ఎమ్మెల్యేలను చేర్చుకోవాలని అనుకోలేదు. కానీ ప్రభుత్వ మనుగడపై పదే పదే బీఆర్ఎస్, బీజేపీ నేతలు వ్యాఖ్యలు చేస్తూండటంతో ఆయన ఎమ్మెల్యేలను ఆకర్షించాలని నిర్ణయించుకున్నారు. చాలామంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని సంకేతం ఇవ్వడానికి ముందస్తుగా మర్యాదపూర్వక భేటీలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీతో పాతిక మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న అభిప్రాయాన్ని కల్పించేందుకు ప్రయత్నించారు. బీఆర్ఎస్ నుంచి వెళ్లిపోయే నేతలు పెరిగిపోతూండటంతో.. బీఆర్ఎస్ఎల్పీ విలీనం ఖాయమనుకున్నారు. కానీ రాను రాను పరిస్థితి నెమ్మదించింది. లోక్ సభ టిక్కెట్లు ఆఫర్ చేసిన వారు మాత్రమే పార్టీలో చేరారు. మిగిలిన వారు ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటామని ఇరవై ఐదు మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతారని చేస్తున్న ప్రచారం అంతా డొల్లగా తేలుతోంది. ముందుకు వచ్చిన ఒక్కో ఎమ్మెల్యేకు కండువా కప్పుతున్నారు కానీ..అందర్నీ ఒకే సారి చేర్చుకుని షాకివ్వాలని అనుకోవడం లేదు. ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ఎల్పీ విలీనం పూర్తి చేసి.. కేసీఆర్ నైతిక స్థైర్యం దెబ్బతీయాలని అనుకున్నారన్న ప్రచారం జరిగింది. కానీ అక్కడొక ఎమ్మెల్యే.. ఇక్కడొక ఎమ్మెల్యే తప్ప.. అందరూ కలసి కట్టుగా వచ్చి చేరే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పటికే ముగ్గురు మాత్రమే కాంగ్రెస్ లో చేరారు. దానం నాగేందర్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం కోసం చేరారు. ఒక వేళ ఓడిపోతే ఆయనకు మంత్రి పదవి ఇస్తారమని ఆఫర్ ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. కడియం శ్రీహరి కూడా పార్టీలో చేరారు. ఆయన కుమార్తెకు లోక్ సభ టిక్కెట్ ఖరారు చేశారు. అలాగే ఖమ్మం జిల్లాకు చెందిన ఏకైక బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ గురవు. అందుకే ఆయన ఫలితాలు వచ్చిన రోజునే కాంగ్రెస్ పార్టీ క్యాంపులో కనిపించారు. రపఆయన చేరికపై పెద్దగా ఎవరూ ఆశ్చర్యపోలేదు. ఇటీవల తుక్కుగూడలో నిర్వహించిన బహిరంగసభలోనే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం చేశారు. ఓ పదహారు మంది ఎమ్మెల్యేల పేర్లు ప్రచారంలోకి వచ్చారు. దాదాపుగా అందరూ ఖండించారు. ఎవరూ పార్టీలో చేరలేదు కూడా. నిజానికి చేరుతారని కాంగ్రెస్ పార్టీ కూడా ప్రకటించలేదు. తాజాగా కేసీఆర్ తమతో ఇరవై మంది ఎమ్మెల్యేల టచ్‌లో ఉన్నారని ప్రకటించగానే.. ఓ ఎమ్మెల్యేను అయినా పార్టీలో చేర్చుకుని షాకివ్వాలనుకన్నారు. ప్రకాష్ గౌడ్ చేరేందుకు సిద్ధమైనా ఆయన ఆగిపోయారు. ఇలాంటి వారు చాలా మంది ఉన్నారని పార్టీలో చేరేందుకు సమయం కావాలని అడుగుతున్నారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ఫలితాల ఆధారంగానే చేరికలు ఉంటాయి. కాంగ్రెస్ పార్టీ పది స్థానాల వరకూ గెల్చుకుంటే ఆ పార్టీకి తిరుగు ఉండదు. బీజేపీ మెజార్టీ స్థానాలను దక్కించుకుంటే రాజకీయం అంతా మారిపోతుందన్న అంచనాలు ఉన్నాయి. బీజేపీకి పరోక్షంగా సాయం చేసేందుకు బీఆర్ఎస్ రెడీ అయిందని చెబుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడే? కాంగ్రెస్ పార్టీలో చేరితే.. తర్వాత సమస్యలు వస్తాయని.. పరిస్తితుల్ని బట్టి నిర్ణయాలు తీసుకుందామన్న ఆలోచనలో ఇతర ఎమ్మెల్యేలు ఉన్నారు. లోక్ సభ ఎన్నికల తర్వాత రేవంత్ ప్రభుత్వం స్థిరంగా ఉంటుదనుకుంటే.. పోలోమంటూ ఎమ్మెల్యేలు చేరిపోడం ఖాయం అనుకోవచ్చు. బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ లోక్ సభ సీట్లు గెల్చుకోవడం అసాధ్యమని అందరూ నమ్ముతున్నారు. ఆ పార్టీ నేతలు కూడా నమ్మకంగా లేరు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీజేపీ ఉపేక్షించదని అనుకుంటున్నారు. కేసీఆర్ కూడా అదే చెబుతున్నారు. కానీ అదంతా మైండ్ గేమ్ రాజకీయమని.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పది కన్నా తక్కువ సీట్లు వచ్చే అవకాశమే లేదని కాంగ్రెస్ నేతలు నమ్ముతున్నారు. కాంగ్రెస్ లో చేరేందుకు అంత ఆసక్తి చూపించకపోయినా బీఆర్ఎస్ లో మాత్రం ఎవరూ యాక్టివ్ గా ఉండం లేదు. పార్టీలో ఉన్నామంటే ఉన్నామన్నట్లుగా సమావేశాలుక హాజరవుతున్నారు కానీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో అంత యాక్టివ్ గా కనిపించడం లేదు. పైగా కాంగ్రెస్ అభ్యర్థులకు కొన్ని చోట్ల.. బీజేపీ అభ్యర్థులకు కొన్ని చోట్ల సహకరిస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి దగ్గరగానే ఉంటున్నారు. సుధీర్ రెడ్డి లాంటి వారి సంగతి చెప్పాల్సిన పని లేదు. రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వక భేటీలకు హాజరై.. తమకు ఉన్న సమస్యలను పరిష్కరించుకున్నారు కానీ పార్టీ మారే ఆలోచన చేస్తున్నారో లేదో స్పష్టత లేదు. పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చే ఫలితాలను బట్టే తర్వాత రాజకీయం ఉంటుందని భావిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తమ ఓటు బ్యాంక్ ను కూడా నిలుపుకోవడానికి కష్టపడితే అప్పుడు మిగిలిన ఎమ్మెల్యేల తమ దారి తాము చూసుకునే అవకాశం ఉంది. అయితే వారి చాయిస్ కాంగ్రెస్ నా బీజేపీనా అన్నది కూడా ఎన్నికల్లో వచ్చే ఫలితాలను బట్టే ఉండవచ్చు.

# యథేచ్ఛగా 'బైరెటిస్' అక్రమ దందా!

- రాత్రి పూట తరలింపు.. అధికారుల నిర్లక్ష్యం
- ప్రభుత్వ ఆదాయానికి గండి



గార్ల: మహబూబాబాద్ జిల్లాలోనే ప్రాధాన్యత సంతరించుకున్న తెల్లరాయి (బైరెటిస్) ఖనిజం నిల్వ ఉన్న ప్రాంతం గార్ల మండలం. మండల కేంద్రానికి సుమారు 7 కిలోమీటర్ల దూరంలో బాలాజీ తండా, కోట్యానాయక్ తండా పంచాయతీల సమీపంలో సుమారు 1000 ఎకరాల్లో తెల్ల రాయి ఖనిజం నిల్వ ఉన్న అటవీ ప్రాంతం. కొన్ని దశాబ్దాల కాలం పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాకు చెందిన కొందరు పెత్తందార్లు.. కొంతమంది గిరిజనులను బినామీలుగా చూపి నాటి ప్రభుత్వం అండదండలతో బైరెటిస్ తవ్వకాలు ముమ్మరంగా జరిపి కోట్ల రూపాయలు దండు కున్నారు. ఈ ఖనిజాలు నిల్వ ఉన్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో ఉందని, తవ్వకాలకు అటవీశాఖ అనుమతులు లేవని 12 ఏండ్ల కిందటే అనుమతులు నిలిపివేశారు. ఈ క్రమంలో గతంలో తవ్వకాలు జరిపి నిల్వ ఉన్న బైరెటిస్ రాళ్లను తరలించకుండా, అక్రమ రవాణాకు వీలు లేకుండా అటవీశాఖ అధికారులు ట్రెంచ్ కొట్టించడం వంటి నియంత్రణా చర్యలు చేపట్టారు. కానీ, బైరెటిస్ రాళ్లను గతంలో లీజుకు తీసుకున్న సమయంలో సబ్ కాంట్రాక్టర్‌గా పని చేసిన ఓ కీలక వ్యక్తి.. రాజకీయ పార్టీ నాయకులు, సంబంధిత శాఖ అధికారుల అండదండలతో రాత్రి సమయంలో గుట్ట రాళ్లను ఖమ్మంలోని ఓ ప్రాంతానికి ట్రాక్టర్లు, లారీల ద్వారా మూడో కంటికి కనిపించకుండా అక్రమంగా రవాణా చేస్తూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం. బైరెటిస్ రాళ్లను తరలించడానికి వీలులేదని అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చెప్పు తున్నారు. కానీ 40-50 కిలోమీటర్ల దూరం నుండి ట్రాక్టర్లు, లారీలు అర్ధరాత్రులు బైరెటిస్ గుట్ట ప్రాంతానికి వచ్చి పట్టు పడుతుండటంతో ప్రభుత్వ అధికారుల పాత్రపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మచ్చుకు కొన్ని ఘటనలు : గతేడాది లారీలో అక్రమంగా బైరెటిస్ రాళ్లను తరలిస్తున్న లారీని స్థానిక పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసి భూగర్భ గనుల శాఖ అధికారులకు అప్పగించారు. సంబంధిత అధికారులు జరిమానా విధించగా సదరు అక్రమదారులు చెల్లించడం గమనార్హం. ఇటీవల రాత్రి సమయంలో బైరెటిస్ గుట్ట నుంచి తెల్ల రాయిని అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టరు మధ్యలోనే మరమ్మతులకు గురి కాగా మార్గమధ్యలోనే తెల్ల రాయిని దిగుమతి చేసిన ఘటన ఉంది. కొన్ని నెలల క్రితం బైరెటిస్ రాళ్లను అక్రమంగా తరలించేందుకు అర్ధరాత్రి బైరెటిస్ గుట్ట వైపు వెళ్తున్న ఓ ట్రాక్టర్.. పినిరెడ్డిగూడెం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢ కొట్టింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా ఖమ్మంకు చెందిన ట్రాక్టరని తేలింది. అసలు అర్ధరాత్రి వేళ ఖమ్మం నుంచి ట్రాక్టరు ఎందుకు వచ్చిందని సమీప ప్రాంతాల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బైరెటిస్ రాళ్లను తరలించేందుకు వచ్చిన ఖమ్మం, మరిపెడకు చెందిన రెండు ట్రాక్టర్లను పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు పట్టుకుని నలుగురిపై కేసు నమోదు చేశారు. బైరెటిస్ రాళ్ల అక్రమ రవాణా జరుగుతుందనడానికి ఈ ఘటనలన్నీ నిదర్శనంగా నిలుస్తున్నాయి. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులతో సహ కొందరు నాయకులు క్షేత్ర స్థాయిలో బైరెటిస్ రాళ్ల నిల్వను పరిశీలించి అక్రమదార్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జయశంకర్ జిల్లాలో విషాదం.. వడదెబ్బతో మహిళ మృతి

జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ ఎండ తీవ్రతకు తట్టుకోలేక మృతి చెందింది. ఎస్ఐ తమాషారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కుమ్మరి అనిత(45) వారం రోజుల నుంచి కూలీ పనులకు వెళ్లడంతో వడదెబ్బకు గురైంది. సోమవారం తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందింది. మృతురాలి అత్త చిన్నక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అనిత మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మున్సిపాలిటీలో నిరంతరాయంగా పారిశుధ్య కార్యక్రమాలు జరగాలి

- డైనేజీలో వ్యర్ధాలు వేయకుండా నియంత్రణ చేయాలి
- ప్రతి ఇంటి నుండి తడి, పొడి వ్యర్ధాలు సేకరణ జరగాలి ...
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



జయశంకర్ భూపాలపల్లి: మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాలు నందు భూపాలపల్లి మున్సిపాలిటీలో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహణపై మున్సిపల్, సింగరేణి అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు శాఖల మధ్య సమన్వయ లేకపోవడం వల్ల పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని అన్నారు. సింగరేణి సంస్థ పరిధిలోని అవాసాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత సంస్థదేనని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య. కార్యక్రమాలు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉందని, పారిశుద్ధ్య కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి వ్యర్ధాల సేకరణ జరగకపోతే అట్టి వ్యర్ధాలు మురుగు కాలువల్లో వేస్తుంటారని తద్వారా మురుగునీరు నిల్వలు పేరుకుపోతాయని అన్నారు. మున్సిపల్.

కమిషనర్ సోమవారం నుండి అన్ని వార్డుల్లో ద్వి చక్ర వాహనంపై పర్యటించి అన్ని వార్డులను తనిఖీ చేయాలని తెలిపారు. ఎక్కడైనా వ్యర్ధాలు పేరుకు పోతే తక్షణమే నోటీస్ జారీ చేసి ఫైన్ విధించాలని ఆదేశించారు. రామప్ప కాలానికి వెళ్ళు మార్గంలో వ్యర్ధాలు పేరుకుపోయానని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పరిశుభ్రం చేయాలని సింగరేణి అధికారులకు సూచించారు. ప్రతి ఇంటి నుంచి తడి,పొడి వ్యర్ధాలు సేకరించాలని, నిరంతరాయంగా జరగక పోవడం వల్ల అపరిశుభ్రత ఏర్పడు తుందన్నారు.

వ్యర్ధాలను ఆరుబయట వేస్తే జరిమానా విధించాలని అన్నారు. దుకాణాల ముందర వ్యర్ధాలు వేయొద్దని వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేయాలని ఆయన సూచించారు. సింగరేణి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పట్టణాన్ని పరిశుభ్రంగా తయారు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, సింగరేణి అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖజనా గలగల.. 20 లక్షల కోట్లు...

న్యూఢిల్లీ: ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల వసూళ్లు పెరిగాయి. 2024 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో, మన దేశంలో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ. 19.58 లక్షల కోట్లకు చేరాయి. వార్షిక ప్రాతిపదికన 17.70 శాతం ఇవి పెరిగాయి. 2022-23 ఫైనాన్షియల్ ఇయర్‌లో ఈ మొత్తం రూ. 16.64 లక్షల కోట్లుగా ఉంది. కేంద్ర బడ్జెట్ సమయంలో, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 18.23 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్ను వసూళ్లను అంచనా వేశారు. తర్వాత దానిని రూ. 19.45 లక్షల కోట్లకు సవరించారు. అయితే, ఆదివారం విడుదల చేసిన గణాంకాలు ఈ అంచనాను కూడా కూడా దాటాయి. రివైజ్డ్ ఎస్టిమేషన్స్ కంటే దాదాపు రూ. 13 వేల కోట్లు ఎక్కువగా భారత ప్రభుత్వ ఖజానాలోకి చేరాయి. బడ్జెట్ అంచనాలతో పోలిస్తే ఏకంగా 1.35 లక్షల కోట్లు ఎక్కువగా వసూలయ్యాయి. ఇది 7.40 శాతం వృద్ధి.ఈజ24లో స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లురూ. 23.37 లక్షల కోట్లుగా ఉన్నాయని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు వెల్లడించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 18.48 శాతం తగ్గి రూ. 19.72 లక్షల కోట్లకు పరిమితమైంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్థూల కార్పొరేట్ పన్ను వసూళ్లు 13.06 శాతం పెరిగి రూ. 11.32 లక్షల కోట్లకు చేరాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ. 10 లక్షల కోట్లు. అఃఱు గణాంకాల ప్రకారం, నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు కూడా ఈజ23 కంటే ఈజ24లో 10.26 శాతం పెరిగి రూ. 9.11 లక్షల కోట్లకు చేరుకున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య రూ. 8.26 లక్షల కోట్లుగా ఉంది.గత ఆర్థిక సంవత్సరంలో స్థూల వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళ్లు 24.26 శాతం పెరిగి రూ. 12.01 లక్షల కోట్లకు చేరాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య రూ. 9.67 లక్షల కోట్లు. నికర వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు కూడా 2023-24 ఆర్థిక సంవత్సరంలో 25.23 శాతం పెరిగి రూ. 10.44 లక్షల కోట్లను అధిగమించాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ. 8.33 లక్షల కోట్లుగా ఉంది. అఃఱు లెక్కల ప్రకారం, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 3.79 లక్షల కోట్ల విలువైన రిఫండ్స్ జారీ అయ్యాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలోని రూ. 3.09 లక్షల కోట్ల రిఫండ్స్‌తో పోలిస్తే గత ఫైనాన్షియల్ ఇయర్‌లో ఇవి 22.74 శాతం పెరిగాయి.

# హత్యాయత్నం భగ్నం నిందితుడు అరెస్టు

హైదరాబాద్: హత్య కుట్రను భగ్నం చేసి నిందితున్ని అరెస్ట్ చేసి ఓ ప్రాణాన్ని హైదరాబాద్ పాతబస్తీ బహదూర్పురా పోలీసుల కాపాదారు. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్పురా పోలీసులు నేరస్తులపై పెట్టిన నిఘా ద్వారా విశ్వసనీయత సమాచారంతో మొహమ్మద్ అలీ అనే నిందితున్ని మీర్ అలం ఫిల్టర్ వద్ద అరెస్ట్ చేసి అతని వద్ద నుండి కత్తిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మొహమ్మద్ అలీ 2021లోని ఓ హత్య కేసులో నిందితుడు. మీడియా సమావేశం ద్వారా డిసిపి సియా చైతన్య వివరాలు వెల్లడించారు. కాలపత్తర్ రౌడీ షీటర్ ఇస్మాయిల్ తో మొహమ్మద్ ఆలీకి శత్రుత్వం ఉన్నది. కొన్ని రోజుల ముందు ఇద్దరి మధ్య గొడవ జరిగింది అప్పటి నుండి ఇస్మాయిల్ ను హత్య చేయాలనే ఉద్దేశంతో మొహమ్మద్ అలీ ఓ కత్తిని కొని అవకాశం కొరకు ఎదురుచూస్తున్నాడు, ఈ సమాచారం అందుకున్న బహదూర్పురా పోలీసులు నిందితుడి కొరకు గాలింపు చేపట్టగా మీర్ అలం ఫిల్టర్ వద్ద నిందితున్ని గుర్తించి అరెస్ట్ చేశారు. సమాచారం సేకరించడం లో నిందితున్ని పట్టుకోవడంలో కీలకంగా వ్యహరించిన బహదూర్పురా పోలీసుల ను దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య అభినందించి రివార్డులను అందజేశారు. మీడియా సమావేశంలో డిసిపి సాయి చైతన్య తో పాటు అదనపు డిసిపి షేక్ జహంగీర్,బహదూర్పురా సిఐ పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ ఎస్ అభ్యర్థులు అవకాశ వాదులు...

**--దేశం కోసం పనిచేసేది బీజేపీ మాత్రమే.**

**--రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు**

కరీంనగర్: పార్లమెంట్ ఎన్నికల కోసం పోటీ పడుతుతున్న అభ్యర్థులు,రాజేందర్ రావ్,వినోద్ కుమార్ రాజకీయ పురావాసం కోరే అవకాశవాదులేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు ఆరోపించారు.బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జీలతో మండల కేంద్రం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైం ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ కి ఆదరణ లేదని కేవలం ఉనికి కోసమే పోరాడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఏనాడైనా ప్రజాక్షేత్రం తో సంబంధం ఉందా అని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా మోదీ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే భాధ్యత బీజేపీ కార్యకర్తలదేనని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులను వివరించాలని సూచించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ లు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని తెలిపారు. గతంలో కంటే రెట్టింపు మెజారిటీ తో బండి సంజయ్ ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు మావురపు సంపత్,బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యవర్గ సభ్యులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జిలు పాల్గొన్నారు.

# పురోహితుడికి అవమానం... కేసు నమోదు చేయాలని డిమాండ్

హైదరాబాద్, కాకినాడ జిల్లా మూలపేట గ్రామంలో ఒక సభ్య సమాజం సిగ్గుపడే ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే పిఠాపురం మండలం మూలపేట గ్రామంలో గ్రామ పురోహితునిగా తన వృత్తిని నిర్వహిస్తున్నారు ఆచెళ్ల సూర్యనారాయణ మూర్తి శర్మ. ఏప్రిల్ 12న వివాహం నిమిత్తం నాగమణి అనే మహిళ కుమారుడి పెళ్ళికి పురోహితునిగా వెళ్లాడు. పెళ్లి తంతు జరుగుతున్న క్రమంలో అక్కడ ఆకతాయిలు కొంతమంది ఆ పురోహితుడు మీద విచక్షణారహితంగా, కించపరిచే విధంగా అక్కడున్న వస్తువులతో దాడికి పాల్పడ్డారు. పెళ్లి జరుగుతున్న క్రమంలో పురోహితుడు మీద పసుపు, కుంకుమ వేసి అసౌకర్యానికి గురిచేశారు. అలాగే కళ్యాణ వేదికపై ఉన్న వస్తువులు చిందర వదరగా పడేసి అతన్ని అవమానానికి గురి చేశారు. ఈ మొత్తం వ్యవహారాన్ని అక్కడ ఉన్న వీడియోగ్రాఫర్ డిపి క్రియేషన్ షూట్ చేసి పురోహితున్ని అవమానిస్తూ పెళ్లి చేసే బ్రాహ్మణుని వీడియోకి సాంగ్ పెట్టి సోషల్ మీడియాలో అప్లోడ్ చేశాడు. దీంతో ఈ వీడియో రాష్ట్రమంతా వైరల్?గా మారింది.

ఈ సంఘటన తెలుసుకున్న విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, జయ హనుమాన్ సేవా సమితి, పిఠాపురం పలు హిందూ సేవా సంఘాలు, బ్రాహ్మణ సేవా సంఘాలు తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో బాధిత పురోహితుడని పిఠాపురం విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ అధ్యక్షులు దువ్వా వెంకటేశ్వరరావు, జై హనుమాన్ సేవాసమితి అధ్యక్షులు సురేంద్ర దత్త, బ్రాహ్మణ సభ్యులు విజయ జనార్ధనాచార్యులు, చెరుకుపల్లి శ్రీరామ్మోహన్ ఆనందు తదితరులు పురోహితుని పరామర్శించారు. ఈ ఘటనపై పెళ్లి జరిగిన ఇంటికి వెళ్లి ఆరాతీశారు. ఇలాంటి ఆకతాయి చేష్టలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు. పెళ్లి జరిగిన వారి బంధువుల ఇంటికి వెళ్లి ఆకతాయిల వివరాలు రాబట్టే ప్రయత్నం చేశారు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దీనిని చూసిన నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ ఘటనపై ఎండోమెంట్ కమిషనర్ సత్యనారాయణ స్పందిస్తూ బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# పొలిటికల్ మైండ్ గేమ్ లో పార్టీలు

హైదరాబాద్: తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ గెలుపు కోసం తమ అస్త్రశస్త్రాల సిద్ధం చేశాయి. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 10-12 స్థానాలు గెలుచుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మరో జాతీయ పార్టీ బీజేపీకి మళ్లీ మోదీ క్రేజే గెలుపు గుర్రమని భావిస్తోంది. గులాబీ పార్టీ గెలుపునకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగారు.ఈ మూడు పార్టీలు తమ తమ బలాబలాలను సమీకరించుకుని 17 ఎంపీ స్థానాల్లో మెజార్టీ స్థానాలు గెలవడానికి కృషి చేస్తున్నాయి. దీని కోసం అన్ని పార్టీలు మైండ్ గేమ్ స్టార్ట్ చేశాయి. గెలుపు తమదేనంటూనే... ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఈ ఎన్నికల తర్వాత ప్రభుత్వం కూలుతుందని ఓ పార్టీ అంటే, మరో పార్టీ ఈ ఎన్నికల తర్వాత కొన్ని పార్టీలు ఉనికి కోల్పోతాయని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్ధానికి తెర లేపాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాలు గెల్చుకోగా, మిత్రపక్షం సీపీఐ ఒక స్థానంలో గెలిచింది. గ్రేటర్ హైదరాబాద్ మినహా ఉత్తర, దక్షిణ తెలంగాణలో మెజార్టీ అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంది. ఈ లెక్కన దాదాపు 12 సీట్ల వరకు తాము గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన, ఆరు గ్యారంటీల అమలు, రాహుల్ గాంధీ పాదయాత్ర, బీజేపీ వ్యతిరేక గాలి తమకు కలిసి వస్తుందన్నది హస్తం పార్టీ అంచనా. అసెంబ్లీ ఎన్నికల్లో చెక్ పెట్టిన బీఆర్ఎస్ మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కింది స్థాయి బీఆర్ఎస్ క్యాడర్ లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగుతోంది. తెలంగాణలో తమ ప్రధాన ప్రత్యర్థి బీజేపీనే తప్ప బీఆర్ఎస్ కాదని నేతలు చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉ ంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసే వ్యాఖ్యలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా, కోమటి రెడ్డి వంటి మంత్రులు ఇలాంటి వ్యాఖ్యలతో మైండ్ గేమ్ లో దిగారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో 4 స్థానాల్లో మాత్రమే కమలం పార్టీ విజయం సాధించింది. ఈ దఫా దశ తిరిగి పది స్థానాలకుపైగా తెలంగాణలో దక్కించుకుంటామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే మాత్రమే బీజేపీ నుంచి గెలిచారు. కాని 4 ఎంపీ స్థానాల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సికింద్రాబాద్‌లలో గెలిచి బీజేపీ సంచలనం సృష్టించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 7 శాతం ఓట్లతో ఒక్క స్థానం గెలిచిన బీజేపీ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 14 శాతం ఓట్లతో 8 స్థానాలు గెల్చుకుంది. అంతే కాకుండా దాదాపు 19 స్థానాల్లో రెండో స్థానంలో బీజేపీ నిలబడటం విశేషం . ఇందులో ఎక్కువ గ్రేటర్ హైదరాబాద్ అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పనిసరిగా 10 స్థానాల వరకు గెలుస్తామని కమలం నేతలు చెబుతున్నారు. ఇప్పటికే ఆ పార్టీ కూడా ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ చేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ అసంతృప్త నేతలను తమ పార్టీలో చేర్చుకుంది. కొందరికి టికెట్లు కూడా ఇవ్వడం జరిగింది. ఇదే క్రమంలో బీజేపీ మా ఎమ్మెల్యేలను టచ్ చేస్తే ప్రభుత్వాన్ని కూల్చేస్తాం అని అల్టిమేటం జారీ చేయడం విశేషం. తమ పార్టీ గేట్ ఓపెన్ చేస్తే 48 గంటల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని జోస్యం చెబుతున్నారు. బొటా బోటి మెజార్టీతో ఉన్న కాంగ్రెస్, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్న స్థానాల్లో గెలవకపోతే ప్రభుత్వ మనుగడ కష్టమేనని కమలం నేతలు తమ అంతర్గత సంభాషణల్లోను చెబుతున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ...పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు కమలం నేతలు సన్సేషనల్ కామెంట్స్ చేస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిలబడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు జిల్లా యాత్రలు చేపట్టారు. రైతులను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేశారు. 39 అసెంబ్లీ స్థానాలు గెలవడంతో ఈ దఫా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 1 లేదా రెండు స్థానాల్లోనే గెలుస్తుందని సర్వేలు చెప్పడంతో కారు క్యాడర్‌లో నిరుత్సాహం ఆవహించింది. దాన్ని పోగొట్టే ప్రయత్నంలో కేసీఆర్ ఉ న్నారు. ఈ క్రమంలోనే ఆయన పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందర గోళ రాజకీయాలు ఉంటాయని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉ ంటేనే తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం బీజేపీ చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని కేసీఆర్ సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు ఈ ఎన్నికల్లో గరిష్ట ఎంపీ స్థానాలు గెల్చుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ-బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ జాతీయ పార్టీ అయినా దాని ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు- మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ- బీఆర్ఎస్ కు వర్తిస్తుంది. అదే రీతిలో శత్రువు-శత్రువు మిత్రువు అన్న నానుడి కూడా ఈ రెండు పార్టీలకు వర్తిస్తుంది. ఎందుకంటే.. జాతీయ స్థాయిలో బీజేపీకి శత్రువు కాంగ్రెస్, రాష్ట్ర స్థాయిలో బీఆర్ఎస్ కు శత్రువు కాంగ్రెస్. ఈ సూత్రం ప్రకారం... బీజేపీ- బీఆర్ఎస్ లు రానున్న రోజుల్లో అంటే పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ను గద్దె దింపే ప్రయత్నాలు చేసే అవకాశం లేకపోలేదు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీనే అటు బీఆర్ఎస్,బీజేపీ ఎమ్మెల్యేలను చేర్చుకుని కౌంటర్ ఎటాక్ చేస్తుందా... లేక కమలం, గులాబీ పార్టీలు కలిసి తెలంగాణలో కాంగ్రెస్ కు చెక్ పెడతాయా అన్నది మాత్రం వేచిచూడాల్సిందే. ఏది ఏమైనా. అన్ని పార్టీలు తమదైన శైలిలో మైండ్ గేమ్ స్టార్ట్ చేశాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# టీచర్ల పదోన్నతులకు 'టెట్' కష్టాలు

**- టెట్ లింకుతో నిలిచిన ప్రమోషన్లు**

**- ఎన్సీటీఈ, రాష్ట్రం భిన్న వాదనలు**

**- ముగిసిన టెట్ దరఖాస్తుల గడువు**

**- మినహాయింపు ఆశించిన టీచర్లకు నిరాశ**




హైదరాబాద్: 'గెజిటెడ్ హెచ్ఎం పదోన్నతికి టెట్ అర్హత సరే.. మరీ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంకు టెట్ అవసరమా? లేదా? స్కూల్ అసిస్టెంట్ నుంచి జీహెచ్ఎం పదోన్నతికి టెట్ అవసరమా? లేదా?' ఇది రాష్ట్ర విద్యాశాఖ వాదనలు..!

'ప్రాథమికోన్నత పాఠశాలల్లో బోధిస్తున్న ఎస్జీటీలకు లో ఫిమేల్ లిట్రసీ రేట్ (ఎల్ఎఫ్ఎల్) హెచ్ఎం పదోన్నతి పొందేందుకు టెట్ అవసరం లేదు. 6, 7, 8 తరగతుల్లో బోధిస్తున్న లాంగ్వేజ్ పండిట్లకు హోదా మారడం లేదు కనుక వీరికి టెట్ అవసరం లేదు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నిర్వహించవచ్చు. 1-5 తరగతులు బోధిస్తున్న వారు హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి పొందేందుకు మాత్రమే టెట్ పేపర్ -2 అవసరం. రాష్ట్ర ప్రభుత్వం టెట్ పాస్ పర్సంటేజీని కుదించవచ్చు. టీచర్లకు ప్రత్యేకంగా టెట్‌ను నిర్వహించవచ్చు. సబ్జెక్టులను బట్టి సిలబస్‌ను నిర్ణయించుకోవచ్చు..' ఇదీ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నేతలకు ఎన్సీటీఈ ఇచ్చిన స్పష్టత..!!

ఇలాంటి భిన్న వాదనలు అటు ఎన్సీటీఈ నుంచి రాష్ట్ర విద్యాశాఖ నుంచి వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మీద ఎన్సీటీఈ.. ఎన్సీటీఈ మీద రాష్ట్ర ప్రభుత్వం పరస్పరం నెపం వేసి తప్పించుకుంటున్నాయి. ఈ వైఖరి రాష్ట్రంలోని టీచర్ల పదోన్నతులకు అడ్డంకిగా మారింది. పదోన్నతులు వస్తాయని ఆశిస్తున్న వారికి నిరాశ ఎదురవుతున్నది. పదోన్నతులు లభించక నియమితులైన పోస్టులోనే రిటైర్మెంట్ కావాల్సిన పరిస్థితి టీచర్లలో నెలకొన్నది.

**కోర్టు కేసుతో బ్రేకులు..**

ఎనిమిదేండ్లుగా నిలిచిపోయిన పదోన్నతులకు గత కేసీఆర్ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్‌నిచ్చింది. దీంతో నిరుడు డిసెంబర్‌లో టీచర్ల పదోన్నతులు, బదిలీలను ప్రక్రియను విద్యాశాఖ చేపట్టింది. తొలుత హెచ్ఎంలను బదిలీచేసింది. ఆ తర్వాత స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెచ్ఎంలుగా పదోన్నతుల ప్రక్రియ చేపట్టింది. వాస్తవానికి 1,947 స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెచ్ఎంలుగా కల్పించాల్సి ఉండగా, మల్టీజోన్-2లో బదిలీలు, పదోన్నతులపై కేసుల కారణంగా ఈ జోన్ పరిధిలో జిల్లా పరిషత్ స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు నిలిచిపోయాయి.

మల్టీజోన్-1లోని ప్రభుత్వ స్కూళ్లు, జడ్పీ స్కూళ్లు, మల్టీజోన్ -2 పరిధిలోని ప్రభుత్వ యాజమాన్య స్కూళ్లల్లో అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించారు. దీంతో 1,219 స్కూల్ అసిస్టెంట్లు హెచ్ఎంలుగా పదోన్నతి పొందారు. మొదట సీనియార్టీ జాబితా విషయంలో కోర్టు కేసుతో మల్టీజోన్ -2లో జిల్లా పరిషత్ టీచర్ల పదోన్నతులు నిలిచిపోయాయి. ఆ తర్వాత కొందరు టీచర్లు పదోన్నతులకు టెట్ తప్పనిసరి అని.. టెట్ ఉన్నవారికే పదోన్నతులు కల్పించాలని కోర్టు కెళ్లారు. దీంతో మల్టీజోన్ -2లో హెచ్ఎంలతోపాటు, రెండు మల్టీజోన్లలో సెకండరీ గ్రేడ్ టీచర్ నుంచి స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు బ్రేకులుపడ్డాయి.

**స్పష్టత కోరిన విద్యాశాఖ**

విద్యాహక్కు చట్టం, ఎన్సీటీఈ నిబంధనల ప్రకారం టీచర్ల పదోన్నతులకు టెట్ అర్హత తప్పనిసరి. టీచర్ల నియామకంతోపాటు పదోన్నతులకు సైతం టెట్ తప్పనిసరి అని ఎన్సీటీఈ స్పష్టంచేసింది. సెకండరీ గ్రేడ్ టీచర్లు స్కూల్ అసిస్టెంట్లుగా, స్కూల్ అసిస్టెంట్లు గెజిటెడ్ హెచ్ఎంలుగా పదోన్నతి పొందాలంటే టెట్ -2లో ఉత్తీర్ణత కావాలి. పదోన్నతులకు టెట్ తప్పనిసరి కావడంతో 2015లోపు టీచర్లంతా ఉత్తీర్ణులు కావాలని కేంద్ర ప్రభుత్వం గడువు విధించింది. ఆ తర్వాత మరో ఐదేండ్లకు పొడిగించారు. రాష్ట్రంలో విద్యాశాఖ కొత్త రిక్రూట్‌మెంట్ వరకే టెట్‌ను అమలుచేసింది. టెట్‌తో సంబంధం లేకుండానే పదోన్నతులు కల్పించింది. దీనిపై అభ్యంతరం తెలుపుతూ కొందరు హైకోర్టుకు వెళ్లారు. పలు అంశాలపై రాష్ట్ర విద్యాశాఖ ఇటీవలే ఎన్సీటీఈ చైర్మన్‌ను కలిసి స్పష్టత కోరింది. దీనిపై ఎన్సీటీఈ స్పష్టతనివ్వలేదని విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.

**ఎన్సీటీఈ చైర్మన్‌ను కలిసిన తపస్ నేతలు**

టెట్‌పై స్పష్టత కోరుతూ తపస్ ప్రతినిధి బృందం శనివారం ఢిల్లీ వెళ్లి ఎన్సీటీఈ చైర్మన్‌ను కలిసింది. తపస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరావు, నవాత్ సురేశ్, సహాధ్యక్షుడు అయిల్నేని నరేందర్‌రావు అదనపు ప్రధాన కార్యదర్శి టీ పెంటయ్య, ఉపాధ్యక్షుడు వోడ్నాల రాజశేఖర్, ఎస్ వెంకట్‌రెడ్డి ఎన్సీటీఈ చైర్మన్ యోగేశ్‌సింగ్‌తో సమావేశమయ్యారు. ఎస్జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) పదోన్నతి కల్పించేందుకు మాత్రమే టెట్ అవసరమని, మిగతా పదోన్నతులకు టెట్ అవసరం లేదని ఎన్సీటీఈ చైర్మన్ తమకు స్పష్టతనిచ్చినట్టు తపస్ నేతలు తెలిపారు. టీచర్లకు ప్రత్యేకంగా టెట్‌ను నిర్వహించవచ్చని, సిలబస్‌ను తగ్గించవచ్చని, ఎన్సీటీఈ నిబంధనలు సడలించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని తమకు తెలిపినట్టు నేతలు వెల్లడించారు. అయితే, టెట్ దరఖాస్తుల గడువు ఇప్పటికే ముగిసింది.

# అకాల వర్షాలు వస్తున్నాయి, రైతులు జాగ్రత్తలు పాటించాలి



**అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

జయశంకర్ భూపాలపల్లి, యాసంగి ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. చిట్యాల మండలంలోని అందుకుతండా, గిద ముత్తారం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అకాల వర్షాలు వస్తున్నాయని రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

కొనుగోలు చేసిన ధాన్యం అకాల వర్షాలకు తడవకుండా తగు చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయిం చిన మిల్లులకు తరలించాలన్నారు. రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు దాన్యం విక్రయించొద్దని, రైతులు పండించిన పంటకు మద్దతు ధర చెల్లించడానికి జిల్లాలో 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2183 రూపాయలు మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. నిర్ణయించిన కనీస మద్దుతు దరకంటే తక్కువకు విక్రయించొద్దని, ఎవరైనా తక్కువ ధరకు కొలుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

రైతులు ఒకేసారి మూకుమ్మడిగా ధాన్యాన్ని మార్కెట్ తీసుకురాకుండా దశల వారిగా వ్యవసాయ అధికారులు సూచించిన తేదీల్లో కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు సూచించారు.

రైతులు ధాన్యం విక్రయాలకు కొనుగోలు కేంద్రాలకు తెచ్చినపుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు.

# మాజీ మంత్రి ,కాంగ్రెస్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు అస్వస్థత

హైదరాబాద్ ఏప్రిల్ 21

మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు అస్వస్థతకు గురయ్యాడు. బీపీ, షుగర్ లెవల్స్ తగ్గడంతో ఆయనను కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. బేగంపేటలోని వెల్‌నెస్ హాస్పిటల్‌లో మోత్కుపల్లికి చికిత్స అందిస్తున్నారు. మాదిగలకు కాంగ్రెస్ పార్టీలో అన్యాయం చేశారంటూ నిన్న దీక్ష చేయడంతో బీపీ, షుగర్ లెవల్స్ పడిపోయాయి. ఆయన ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు.

# మంచు మనోజ్ బ్యాక్ టు సెట్స్.. ఇంతకీ ఏ సినిమానో మరి..!

సినిమాలతో సంబంధం లేకుండా సఫరేట్ ఫ్యాన్ బేస్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు టాలీవుడ్ యంగ్ యాక్టర్ మంచు మనోజ్ (%మీుఅప్త్రుబ మీుఅశీయ%). ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా ప్రస్తుతం రెండు సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే.

అయితే రీసెంట్‌గా తేజసజ్జా పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీని ప్రకటించాడని తెలిసిందే. మిరాయి ( %వీఱఅతీుఱ%). టైటిల్‌తో రాబోతున్న ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రితికానాయక్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ చిత్రంలో మంచు మనోజ్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నాడు. కొన్ని రోజులుగా తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్ ఇవ్వకుండా సస్పెన్స్‌లో పెట్టిన మంచు మనోజ్ తాజాగా షూట్‌లో జాయిన్ అయ్యాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ఓ ఫొటో విడుదల చేసి హింట్ ఇచ్చేశాడు. మళ్లీ సెట్‌లోకి వచ్చినందుకు సంతోషంగా ఉంది.. నేను బాగా ఇష్టపడేదాన్ని చేస్తున్నా.. అంటూ టీషర్ట్‌లో బ్లాక్ గాగుల్స్, క్యాప్ పెట్టుకొని స్టైలిష్‌గా నిలబడ్డ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది.




మనోజ్ హింట్ ప్రకారం మిరాయ్ సెట్స్‌లో జాయిన్ అయినట్టు తెలుస్తోంది. మంచు మనోజ్ ప్రస్తుతం అహం బ్రహ్మాస్మి, %ఎష్ట్రుఁ ప్త్రవ టఱంప్త్ర%.. మనం మనం బరంపురం (క్యాప్షన్) సినిమాల్లో నటిస్తున్నాడు. వరుణ్ (డెబ్యూ డైరెక్టర్) కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో వస్తున్న %ఎష్ట్రుఁ ప్త్రవ టఱంప్త్ర% అనౌన్స్ మెంట్ పోస్టర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. డార్క్ కామెడీ–హై ఆక్టేన్ థ్రిల్లింగ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతున్నట్టు ఇప్పటికే లాంఛ్ చేసిన లుక్‌తో అర్థమవుతోంది. శ్రీకాంత్ రెడ్డి అనే కొత్త దర్శకుడితో చేస్తున్న 'అహం బ్రహ్మాస్మి' ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది.

# వంద రోజులు పూర్తి చేసుకున్న 'హనుమాన్'.. దర్శకుడు స్పెషల్ పోస్ట్

టాలీవుడ్ రీసెంట్ బ్లాక్ బస్టర్ హనుమాన్ విడుదలై నేటికి 100 రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు ప్రశాంత్ వర్మ ఎక్స్ వేదికగా స్పెషల్ పోస్ట్ పెట్టాడు.

హనుమాన్ సినిమా విడుదలై 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా.. ఈ అద్భుతమైన ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక అభినందనలు. హనుమాన్ వంద రోజుల వేడుకలను థియేటర్లలో జరుపుకోవడం నా లైఫ్ టైం ఆరాధించే క్షణం. ఈ రోజుతో అది జరిగింది. ఇటీవల కాలంలో ఒక చిన్న సినిమా వచ్చి థియేటర్‌లలో వంద రోజులు కంప్లీట్ చేసుకోవడం అనేది అరుదు. ఈ మైలురాయిని అందించినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఎల్లప్పుడూ నా వెన్నంటే ఉండి నాకు మద్దతునిచ్చిన మీడియా మిత్రులకు, నా టీమ్ మొత్తానికి ధన్యవాదాలు అంటూ ప్రశాంత్ వర్మ రాసుకోచ్చాడు.




ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో తేజ సజ్జా కథా నాయకుడిగా నటించాడు. జనవరి 12న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద సుమారు రూ.300 కోట్లకు పైగా వసూళ్ళను రాబట్టింది. ఇక ఇదే సినిమాకు ముగింపులో సీక్వెల్ ఉంటుందని ప్రశాంత్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. 'హనుమాన్' సీక్వెల్ 'జై హనుమాన్' అనే టైటిల్‌తో రానుంది. 'రాముడికి హనుమంతుడు ఇచ్చిన మాట ఏమిటి?' అన్న స్టోరీతో ఈ సినిమా రానుండగా.. 2025లో ప్రేక్షకుల ముందుకురానుంది.

# గిల్లీ' రీ రిలీజ్‌తో బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టిన విజయ్

సూపర్ స్టార్ దళపతి విజయ్, త్రిష కృష్ణన్ ప్రధాన పాత్రలో వచ్చిన చిత్రం 'గిల్లీ' (%+ప్త్రఱశ్రీశ్రీఱ%). టాలీవుడ్ ఆల్ టైం బ్లాక్ బస్టర్‌గా నిలిచిన మహేష్ బాబు 'ఒక్కడు'(%ూఎుఱఎబ%) సినిమాకు రీమేక్‌గా తమిళంలో ఈ సినిమా వచ్చింది.


2004 ఏప్రిల్17న విడుదలైన ఈ చిత్రం తమిళనాడులో బ్లాక్ బస్టర్‌గా నిలువడమే కాకుండా విజయ్ ఆల్ టైం బ్లాక్ బస్టర్ చిత్రాలలో ఒక్కటిగా ఈ సినిమా చోటు సంపాదించుకుంది. అయితే ఈ సినిమా విడుదలై 20 ఏండ్లు పూర్తయిన సందర్భంగా విజయ్ అభిమానులు రీ రిలీజ్ ప్లాన్ చేయలని కోరగా.. చిత్రయూనిట్ స్పందించి ఏప్రిల్ 20న తమిళనాడుతో పాటు.. ఓవర్సీస్‌లోనూ భారీ ఎత్తున రీ రిలీజ్ చేశారు. అయితే దాదాపు 800 థియేటర్లలో ఈ మూవీని మళ్లీ విడుదల చేయగా.. నిన్న ఒక్కరోజే రూ.10 కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది ఈ చిత్రం. దీంతో తమిళనాడులో విజయ్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. రీ రిలీజ్ సినిమాతోనే ఈ రేంజ్‌లో వచ్చాయి అంటే విజయ్ నటిస్తున్న తాజా చిత్రం గోట్ (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్)కు ఏ రేంజ్‌లో కలెక్షన్లు వస్తాయో అని ఫ్యాన్స్ తెగ చర్చించుకుంటున్నారు.



ఇక గోట్ సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమాకు వెంకట్ ప్రభు (%ఎవఅఖ్ ాతీుఎప్త్రబ%) దర్శకత్వం వహిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇక రీసెంట్‌గా సినిమా తేదీని కూడా అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమాను సెప్టెంబర్ సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు.

# యంగ్ లుక్‌లో బిగ్‌బి.. అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చిన కల్కి టీమ్!

ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న కల్కి 2892 ఏడీ సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో బిగ్‌బి అమితాబ్ బచ్చన్ పాత్రను పరిచయం చేస్తూ ఒక టీజర్‌ను వదిలింది. ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా స్టార్ స్పోర్ట్స్ ఛానల్‌లో ఈ టీజర్‌ను ప్రసారం చేసింది. అందులో యంగ్‌లుక్‌లో అమితాబ్ కనిపించడం ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేసింది. ఈ టీజర్‌లో ముసుగుతో ధ్యానం చేస్తున్న అమితాబ్ బచ్చన్ దగ్గరకు వచ్చిన ఓ బాలుడు.. నువ్వు చనిపోవా? నువ్వు దేవుడివా.. అసలు నువ్వు ఎవరు అని అడుగుతాడు. అప్పుడు తన ముసుగును తొలిగించిన అమితాబ్.. ద్రోణాచార్యుడి కుమారుడు అశ్వత్థామ ను అని తన గురించి పరిచయం చేసుకుంటాడు. ఈ సమయంలో ఫ్లాష్‌బ్యాక్‌కు సంబంధించి కొన్ని విజువల్స్‌ను చూపించారు. అందులో అమితాబ్ బచ్చన్ యంగ్ లుక్ కూడా ఉ ఒడటం అందర్నీ సర్‌ప్రైజ్ చేసింది. టెక్నాలజీ సాయంతో అమితాబ్‌ను యంగ్‌గా చూపించినట్లు తెలుస్తోంది. కాగా, కల్కి సినిమాలో అమితాబ్ బచ్చన్ పాత్ర శివుడిని పోలి ఉంటుందని కొంతకాలంగా ప్రచారం జరుగుతుంది. దీనికి తగ్గట్టుగానే ఈ టీజర్‌లో అమితాబ్‌కు మూడో కన్ను ఉన్నట్లుగా చూపించడం గమనార్హం. మొత్తమ్మీద ఈ విజువల్స్ సినిమాపై మరింత ఆసక్తి రేకెత్తించేలా ఉన్నాయి.



నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్‌గా తెరకెక్కుతున్న కల్కి 2898 ఏడీ సినిమాలో అమితాబ్ బచ్చన్‌తో పాటు బాలీవుడ్ బ్యూటీలు దీపికా పదుకొణె , దిశా పటానీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. లోక నాయకుడు కమల్ హాసన్ కూడా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ చిత్రాన్ని మే 9వ తేదీన విడుదల చేస్తామని చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించింది. కానీ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఈ సినిమా వాయిదా పడే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కొత్త రిలీజ్ డేట్‌పై చిత్ర బృందం త్వరలోనే క్లారిటీ ఇస్తుందని కూడా వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఇప్పటివరకు దీనిపై చిత్ర యూనిట్ స్పందించలేదు.

# 'ధమాకా' దర్శకుడితో కొత్త చిత్రం ప్రారంభించిన సందీప్ కిషన్




'ఊరిపేరు భైరవకోన' చిత్రంతో ఇటీవలే మంచి విజయాన్ని అందుకున్నారు హీరో సందీప్‌కిషన్. ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌తో ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడు.

ఇప్పటికే ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో 'వైబ్' అనే సినిమా చేస్తున్న సందీప్ తాజాగా మరో సినిమాను పట్టాలెక్కించాడు. గతేడాది 'ధమాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న దర్శకుడు త్రినాథరావు దర్శకత్వంలో సందీప్‌కిషన్ 30వ సినిమాను ప్రారంభించాడు.

హనుమాన్ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్ట్ మంగళవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ ప్రాజెక్ట్ ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజ్ క్లాప్‌నివ్వగా, విజయ్ కనకమేడల కెమెరా స్విఛాన్ చేశారు. అనిల్ సుంకర గౌరవ దర్శకత్వం వహించారు. %ూఖ%30వ సినిమాగా రూపొందనున్న ఈ చిత్రానికి రాజేశ్ దండా నిర్మాత. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ కథ, కథనం, మాటలు అందిస్తున్నారు. త్రినాథరావు నక్కిన, ప్రసన్నకుమార్ బెజవాడ కాంబినేషన్‌లో పలు విజయవంతమైన సినిమాలు వచ్చిన విషయం తెలిసిందే. సందీప్ ఇందులో డిఫరెంట్ కేరక్టర్‌లో కనిపించనున్నారని, అత్యున్నత సాంకేతిక విలువలతో భారీ స్థాయిలో ఈ చిత్రం రూపొందనున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్యమూవీస్ బ్యానర్‌లు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.

# పర్సనల్ బాడీ గార్డ్ పెళ్లికి హాజరైన విజయ్ దేవరకొండ.

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస ఫ్లాప్‌లతో సతమవుతున్న విషయం తెలిసిందే. గీతా గోవిందం తర్వాత విజయ్‌కు మళ్లీ అలాంటి హిట్ పడలేదు. రీసెంట్‌గా వచ్చిన ఖుషి, ఫ్యామిలీ స్టార్ చిత్రాలు కూడా ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయాయి. ఇక విజయ్ ఆశలన్నీ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి సినిమాపైనే ఉన్నాయి. ఈ చిత్రం త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఇక వర్క్ లైఫ్ ఫుల్ బిజీగా ఉండే రౌడీ హీరో సమయం దొరికినప్పుడు తన కుటుంబంతో పాటు అభిమానులను అప్పుడప్పుడు కలుస్తూ ఉంటాడు. తాజాగా విజయ్ దేవరకొండ తన పర్సనల్ బాడీ గార్డ్ రవి పెళ్లికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించాడు. హైదరాబాద్‌లో జరిగిన ఈ పెళ్లికి బ్లూ కుర్తాలో సంప్రదాయ లుక్‌లో వచ్చిన విజయ్ అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ పెళ్లికి విజయ్‌తో పాటు రౌడీ ఫ్యామిలీ వచ్చి సందడి చేసింది.

# రజనీ, నాగార్జున కలిసి సినిమా

చెన్నై, : కప్పుడు మాత్రమే కాదు.. ఇప్పుడు కూడా మల్టీ స్టారర్లకు విపరీతమైన క్రేజ్ ఉంది. తెలుగులో హీరోలు ఎక్కువగా ఎవరు ప్రాజెక్ట్స్‌లో వారు బిజీగా ఉండడంతో ఇతర హీరోలతో కలిసి నటించే అవకాశం ఎక్కువగా ఉండడం లేదు. కానీ తమిళంలో మాత్రం రెగ్యులర్‌గా మల్టీ స్టారర్ ప్రాజెక్ట్స్‌ను వర్కవుట్ చేయడానికే ప్రయత్నిస్తున్నారు దర్శకులు. అందుకే 32 ఏళ్ల క్రితం కలిసి నటించిన నాగార్జున, రజనీకాంత్ కాంబినేషన్‌ను మళ్లీ ఇన్నేళ్ల తర్వాత వర్కవుట్ అయ్యేలా చేయాలని చూస్తున్నాడు ఓ యంగ్ డైరెక్టర్. రజనీ హీరోగా నటించనున్న తరువాతి చిత్రంలో నాగ్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్టు సమాచారం.సూపర్ స్టార్ రజనీకాంత్ మల్టీ స్టారర్ సినిమాలకు ఎప్పుడూ నో చెప్పరు. ఆయన చివరి చిత్రం 'జైలర్'లో కూడా కన్నడ హీరో శివ రాజ్‌కుమార్, మలయాళ స్టార్ మోహన్ లాల్‌తో కలిసి నటించారు. ఇప్పుడు నాగార్జునతో కలిసి నటించడానికి సిద్ధమవుతున్నారు. యంగ్ డైరెక్టర్ లోకేశ్ కనకరాజ్ డైరెక్షన్‌లో రజనీ ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం 'తలైవార్ 171' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీలో నాగార్జున కూడా నటించనున్నట్టు అటు కోలీవుడ్, ఇటు టాలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. కేవలం నాగార్జున మాత్రమే కాదు.. ఈ సినిమా కోసం మరెందరో స్టార్లను రంగంలోకి దించనున్నాడట లోకేశ్.

'తలైవార్ 171'లో నాగార్జున కూడా ఓ పాత్ర చేస్తే బాగుంటుందని ఆయనను సంప్రదించాడట దర్శకుడు లోకేశ్ కనకరాజ్. అయితే నాగార్జున ఇంకా ఈ మూవీని ఓకే చేశారా లేదా అన్న విషయం మాత్రం బయటికి రాలేదు. ఒకవేళ ఇదే నిజమయితే 32 ఏళ్ల తర్వాత నాగార్జున, రజనీకాంత్‌ను ఒకే స్క్రీన్‌పై చూడనున్నారు ప్రేక్షకులు. వీరిద్దరూ చివరిగా 1991లో విడుదలయిన 'శాంతి క్రాంతి' అనే చిత్రంలో కలిసి కనిపించారు. ఇక నాగార్జున సైతం ఎప్పటినుండి అయినా మల్టీ స్టారర్లను ఎక్కువగానే ఇష్టపడతారు. ప్రస్తుతం ధనుష్‌తో కలిసి 'కుబేర' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు నాగ్. ఇప్పుడు రజనీకాంత్ మూవీని కూడా కచ్చితంగా ఓకే చేస్తారని ప్రేక్షకులు భావిస్తున్నారు.నాగార్జునను మాత్రమే కాదు... ఇంతకు ముందే 'తలైవార్ 171'లో గెస్ట్ రోల్ చేయడం కోసం బాలీవుడ్ హీరో రణవీర్ సింగ్‌ను కూడా సంప్రదించాడట లోకేశ్ కనకరాజ్. సౌత్ సినిమాలు అన్నా.. సౌత్ యాక్టర్స్ అన్నా.. రణవీర్‌కు ఇష్టం కాబట్టి ఈ గెస్ట్ రోల్‌ను తాను ఓకే చేయాలని అనుకుంటున్నట్టు సమాచారం. ప్రస్తుతం నాగార్జున, రణవీర్ సింగ్ పేర్లు మాత్రమే బయటికొచ్చినా.. మరెందరో స్టార్లను కూడా ఈ సినిమా కోసం సంప్రదించాలనే ఆలోచనలో ఉన్నాడట లోకేశ్. ప్రస్తుతం రజనీకాంత్.. జ్ఞానవేల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వెట్టయాన్' మూవీ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. అది పూర్తయిన వెంటనే 'తలైవార్ 171' సెట్స్‌లో అడుగుపెట్టనున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**